

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు దావోస్ టూర్




సంపుటి : 14 | సంచిక : 24 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 21-01-2026 | పేజీలు :12 | వెల :03/-


## మదర్ ఆఫ్ ఆల్ డీల్స్.. భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై ఈయూ చీఫ్

న్యూఢిల్లీ:పల్లె వెలుగు




ఈయూ-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దాదాపు ఖరారయ్యే దశలో ఉందని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్ తెలిపారు. భారత్-ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న నేపథ్యంలో దీనిపై యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈయూ-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దాదాపు ఖరారయ్యే దశలో ఉందని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో వెల్లడించారు. భారీ వాణిజ్యం, దాని ప్రభావం రీత్యా ఈ ఒప్పందాన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా ఆమె అభివర్ణించారు. ఈ ఒప్పందం ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక డీల్ అయ్యే అవకాశాలున్నాయని చెప్పారు.'ఈ ఒప్పందం దిశగా ఇంకా చేయాల్సిన వర్క్ ఉంది. మనం చారిత్రక ఒప్పందం కుదుర్చుకునే దిశగా ముందుకు సాగుతున్నాం. కొందరు దీనిని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా చెబుతున్నారు. ఈ డీల్‌తో 200 కోట్ల మంది ప్రజలకు వస్తువులు, సేవల ఎగుమతి-దిగుమతులకు వీలుంటుంది. ఇది ప్రపంచ జీడీపీలోనే 25 శాతానికి సమానం' అని లియెన్ తెలిపారు.

## స్విట్జర్లాండ్‌లో ట్రంప్ విందు.. ఏడుగురు భారతీయ సీఈవోలకు ఆహ్వానం

పల్లె వెలుగు



స్విట్జర్లాండ్‌లో జరుగుతోన్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సుకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా దావోస్‌లో ట్రంప్ విందు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఆ విందుకు ఏడుగురు భారతీయ సీఈవోలకు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ సదస్సుకు ప్రపంచ నలుమూలల నుంచి దేశాధినేతలు, ప్రముఖ వ్యాపారవేత్తలు, రాజకీయ నేతలు హాజరవుతున్నారు. ఈ సమావేశాల్లో పాల్గొనేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరేళ్ల విరామం తర్వాత దావోస్‌కు రానున్నారు. ట్రంప్ డబ్ల్యూఈఎఫ్‌లో పాల్గొనడం ఇది మూడోసారి..ఈ సందర్భంగా ట్రంప్ ప్రత్యేక విందును ఏర్పాటు చేయనున్నారు. ఈ విందుకు ఏడుగురు భారతీయ సీఈవోలు ఆహ్వానం అందుకున్నారని సమాచారం. భారత్‌కు చెందిన ముఖ్య వ్యాపారవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ట్రంప్ ఇచ్చే విందులో పాల్గొనే వారిలో టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, భారతి ఎంటర్‌ప్రైజెస్ అధినేత సునీల్ మిత్తల్, విప్రో సీఈవో శ్రీని పల్లియా, ఇన్ఫోసిస్ సీఈవో సలీల్ ఎస్. పరేఖ్, బజాజ్ ఫిన్‌సెర్వ్ సీఎండీ సంజీవ్ బజాజ్, మహీంద్రా గ్రూప్ సీఈవో అనీష్ షా, జూబిలెంట్ భర్తియా గ్రూప్ సహ వ్యవస్థాపకుడు హరి ఎస్. భర్తియా ఉన్నారని సమాచారం.ఈ ఏడాది వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు 130కి పైగా దేశాల నుంచి సుమారు 3,000 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు, వాణిజ్య సుంకాల విధానాలు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ ప్రసంగంపై అందరిలో ఆసక్తి నెలకొంది.

## తెలంగాణ సీఐడీ విప్లవాత్మక నిర్ణయం

హైదరాబాద్, జనవరి 20 పల్లె వెలుగు




తెలంగాణ సీఐడీ విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక కేసుల్లో బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించింది. దేశంలోనే తొలిసారి పౌర కేంద్రిత పోలీసింగ్‌కు సీఐడీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ సీఐడీ విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక కేసుల్లో బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించింది. దేశంలోనే తొలిసారి పౌర కేంద్రిత పోలీసింగ్‌కు సీఐడీ శ్రీకారం చుట్టింది. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా మహిళలు, చిన్నారుల కేసుల్లో తక్షణ చర్యలు ఉంటాయి. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాల్లో తీవ్ర మానసిక ఒత్తిడి ఉన్న కేసులు, పోక్సో చట్టం కింద కేసులు, ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలు, ర్యాగింగ్ వంటి కేసుల్లో ఫోన్ చేస్తే చాలు పోలీసులు ఇంటికే వస్తారు.బాధితుల నివాసం, ఘటనా స్థలం, ఆసుపత్రి వంటి వివిధ ప్రాంతాల్లో పోలీసులు అక్కడికక్కడే ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఈ కొత్త విధానంలో ఇంటి వద్దే బాధితుల నుండి ఫిర్యాదులు తీసుకోవడం జరుగుతుంది. ఆ తర్వాత వెంటనే సంబంధిత స్టేషన్‌కు పంపి ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. ఎఫ్ఐఆర్ ప్రతిని ఇంటి వద్దే బాధితులకు అందిస్తారు. దీంతో ప్రకారం స్టేట్‌మెంట్ రికార్డింగ్, సాక్ష్యాల సేకరణ వంటి ప్రక్రియలు అక్కడికక్కడే చేయనున్నారు. పౌర కేంద్రిత పోలిసింగ్ విధానాన్ని అన్ని పోలీస్ యూనిట్లు తప్పనిసరిగా అమలు చేసేలా స్పష్టమైన ఆదేశాలు విడుదలయ్యాయి.

## ఆర్జీవీ ఎంట్రీ.. రగులుతున్న రావణ కాష్టంలా రెహమాన్ వ్యవహారం

పల్లె వెలుగు




ఎ. ఆర్. రెహమాన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు కారణంగా చెలరేగిన వివాదం ఇంకా ముగిసిపోలేదు. పాత ముచ్చట్లను ఈ సందర్భంగా వెలుగులోకి తెచ్చి దీనిని ఇంకా సజీవంగా ఉంచే ప్రయత్నం కొందరు చేస్తున్నారు.ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసి రెండు రోజులు గడిచిపోయినా ఇంకా సోషల్ మీడియాలో మాత్రం ఆ వివాదానికి ఫుల్ స్టాప్ పడలేదు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, ఈ దేశం తనకు గురువు లాంటిదని, ఇదే తన ఇల్లు అని రెహమాన్ వివరణ ఇచ్చినా... కొందరు ఇంకా ఈ చిచ్చును రాజేస్తూనే ఉన్నారు. ఇదే సమయంలో రెహమాన్ వ్యాఖ్యలను అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారని కొందరంటున్నారు. మలయాళ సంగీత దర్శకుడు కైలాష్ మీనన్ ఈ విషయంలో రెహమాన్ కు బాసటగా నిలిచాడు. 'మీకు నచ్చకపోతే రెహమాన్ వ్యాఖ్యలతో విభేదించండి... కానీ ఆయన్ని అవమానించకండి' అనే పేర్కొన్నాడు. అదే పోస్ట్ ను రెహమాన్ కుమార్తెలు రీ-పోస్ట్ చేస్తూ 'తమ తండ్రి అనుభవంతో వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని తప్పుపట్టడం సరికాదని అన్నారు. ఆయన స్వేచ్ఛను హరించడం దగదని హితవు పలికారు. ఇక 'లజ్జా' నవలతో భారతదేశమంతటినీ తన వైపు తిప్పుకున్న తస్లీమా నస్రీన్... రెహమాన్ వంటి వారికి వివక్ష అనే సమస్యే రాదని చెప్పారు. 'ఆయన భారతదేశంలో ప్రముఖ వ్యక్తి. సంపన్నుడు. నాకు తెలిసి సంగీత దర్శకుడిగానూ ఆయన అధిక పారితోషికం తీసుకుంటూ ఉంటారు. అలాంటి వారికి సమస్యలు ఎదురుకావు. షారుఖ్ ఖాన్ , సల్మాన్ ఖాన్ , ఆమిర్ ఖాన్ , జావెద్ అక్తర్ వీళ్ళవంటి సూపర్ స్టార్స్ కు, సంపన్నులకు ఎలాంటి సమస్యలు రావు' అని ఆమె అభిప్రాయపడ్డారు. రెహమాన్ ను అన్ని మతాల వారు గౌరవిస్తారని తస్లీమా నస్రీన్ అన్నారు.

## సంపాదకీయం

### ఇలా..యుద్ధాలతో నశిస్తామా



యుద్ధాలు లేకపోతే, ఉద్రిక్తతలు అంతరిస్తే ప్రపంచం ఎంతో అందంగా మారిపోతుంది, ఆర్థికంగా కళకళలాడుతుంది. ప్రపంచ జీడీపీ ఒక్కసారిగా అయిదు శాతం వరకూ ఎగబాకుతుంది. 2021లో... యుద్ధాలు లేకపోతే, ఉద్రిక్తతలు అంతరిస్తే ప్రపంచం ఎంతో అందంగా మారిపోతుంది, ఆర్థికంగా కళకళలాడుతుంది. ప్రపంచ జీడీపీ ఒక్కసారిగా అయిదు శాతం వరకూ ఎగబాకుతుంది. 2021లో చేసిన ఒక అధ్యయనం ప్రకారం యుద్ధాలు, ఘర్షణలే లేకపోతే కృత్రిమ మేధ (ఏఐ), బయోటెక్నాలజీ, ఇంధన రంగాలు చాలా ఏళ్లక్రితమే మానవాళికి అందుబాటులోకొచ్చేవి. ఆకలి, అనారోగ్యం, దారిద్ర్యం అంతమయ్యేవి. మానవజాతి ఇంకా ఎంతో ప్రగతి సాధించి, ఆనందదాయక ప్రపంచం ఏర్పడి ఉండేది. చరిత్రలో నమోదైన తొలి రాజ్య విస్తరణ యుద్ధం క్రీస్తు పూర్వం 336323 మధ్య జరిగింది. వ్యూహం, ఎత్తుగడల్లో ఆరితేరిన అలెగ్జాండర్ సాగించిన యుద్ధమది. అతడిని గ్రీకువీరుడిగా, జగజ్జేతగా నిలబెట్టడానికి ఆ యుద్ధం తోడ్పడి ఉండొచ్చు గానీ, అందులో మరణించిన సైనికులు, ప్రజల సంఖ్య లక్షల్లో ఉండవచ్చని అంటారు. ఇక దానివల్ల వచ్చిపడిన కరువు కాటకాలు, అంటువ్యాధుల సంగతి చెప్పనవసరం లేదు. ప్రపంచ జనాభా అప్పటికి దాదాపు 10 కోట్లకు మించదు. చాలా సమాజాలు ఈ యుద్ధం తర్వాత నిర్మానుష్యంగా మారడం లేదా బానిసలుగా పరాయి దేశాలకు పోవడం జరిగాయంటే జన నష్టం ఎంతగా జరిగి ఉంటుందో ఊహించుకోవచ్చు నేక యుద్ధాలు, వాటి పర్యవసానాలు లక్షలమంది ఉసురుతీశాయి. సాగిన నిరంతరాయ యుద్ధాలు దాదాపు 80 లక్షల మందిని బలిగొన్నాయి.

## వాణిజ్యం, టారిఫ్‌ల యుద్ధంలో విజేతలెవరూ వుండరు

➡ దావోస్ సమావేశాల్లో చైనా

దావోస్ పల్లె వెలుగు




వాణిజ్యం, టారిఫ్‌ల యుద్ధంలో విజేతలంటూ ఎవరూ వుండరని చైనా పేర్కొంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో మరింత సహకారం, చర్చలు అవసరమని తెలిపింది. ఇక్కడ జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) వార్షిక సమావేశంలో చైనా ఉప ప్రధాని హె లైఫెంగ్ మాట్లాడుతూ, ప్రపంచానికి చైనా తన ద్వారాలు బార్లా తెరుస్తుందని చెప్పారు. తమ మార్కెట్‌ను ముఖ్యంగా సేవా రంగాన్ని విస్తరించుకోవాలని భావిస్తున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో పరస్పర సహకారం, చర్చలు మరింతగా జరగాల్సి వుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక సార్వజనీకరణ సక్రమంగా లేనపుడు దేశాలు దాన్ని సంపూర్ణంగా తిరస్కరించలేవని, అలాగే తమకు తాముగా ఏకాకులు కావడానికి కూడా వెనక్కి మళ్ళలేవని ఆయన వ్యాఖ్యానించారు. చైనాలో జరుగుతున్న ఆర్థిక ప్రగతిని ఆయన వివరించారు. 2026లో తమ ఆర్థిక ఎజెండాలో దేశీయ డిమాండ్‌కు అత్యధిక ప్రాధాన్యతనివ్వనున్నట్లు చెప్పారు. ఉత్పత్తి సామర్ధ్యాలను గణనీయంగా పెంచుకుంటూనే మరోపక్క వినిమయాన్ని పెంపొందించడానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ చర్యలు, నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఊరూరా ఉత్సవాలు

పల్లె వెలుగు

ఊర్కొండపేటలో అంజన్న రథోత్సవం ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన పుణ్యక్షేత్రాల్లో బ్రహ్మోత్సవాలు, జాతరలు, ఉర్సులు వైభవంగా కొనసాగుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం తెల్లవారుజామున రథోత్సవం నిర్వహించారు. అంతకుముందు అర్చకులు స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహన్ని మేళతాళాల మధ్య తీసుకొచ్చి రథంపై ఉంచారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత అర్చకులు దత్తాత్రేయశర్మ, ప్రవీణ్‌శర్మ, మహేశ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో కలిసి రథాన్ని లాగారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అభయాంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## 12న ఉక్కు కార్మికుల సమ్మె

పల్లె వెలుగు



వచ్చే నెల 12న సమ్మె చేపట్టనున్నామని ఉక్కు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. సమస్యల పరిష్కారమే ప్రధాన డిమాండ్. వచ్చే నెల 12న సమ్మె చేపట్టనున్నామని ఉక్కు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ప్లాంటులో పనిచేస్తున్న నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు పలు సమస్యలతో సతమతమవుతున్నారని, వాటిని యాజమాన్యం త్వరితగతిన పరిష్కరించాలని, లేదంటే సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ నెల 13న స్టీల్‌ప్లాంటు సీఐటీయూ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో సమ్మె నిర్ణయం తీసుకున్నారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నవాటితో పాటు ఇటీవల యాజమాన్యం సృష్టించిన సమస్యలను పరిష్కరించాలని కార్మిక వర్గం డిమాండ్ చేస్తోంది. మరోసారి సమావేశమై యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వాలని, బహిరంగ సభలు నిర్వహించి సమ్మె ఆవశ్యకతపై కార్మికవర్గాన్ని చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టాలని కార్మిక సంఘాల నాయకులు నిర్ణయం తీసుకున్నారు.నిలుపుదల చేసిన హెచ్‌ఆర్‌ఏ పునరుద్ధరించాలి.

# కార్యకర్తలే పార్టీకి ప్రాణం.. క్షేత్రస్థాయిలో వైఎస్సార్‌సీపీ బలోపేతం: కాటసాని రాంభూపాల్ రెడ్డి







**పాణ్యం నియోజకవర్గ స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశం**

**గ్రామ, వార్డు స్థాయి కమిటీల ఏర్పాటుకు ప్రత్యేక డ్రైవ్**

**పాల్గొన్న ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, మేయర్ బి.వై. రామయ్య**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కల్లూరు అర్బన్ పరిధిలోని 35వ వార్డు ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో పాణ్యం నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు.పార్టీ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్:ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కమిటీల పునర్నిర్మాణం జరుగుతోందన్నారు. పాణ్యం నియోజకవర్గంలోని ప్రతి గ్రామ, వార్డు మరియు డివిజన్ స్థాయిలో కమిటీలను అత్యంత పారదర్శకగా, క్రమపద్ధతిలో ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. లక్షల సంఖ్యలో కార్యకర్తలకు ఈ కమిటీల్లో భాగస్వామ్యం కల్పిస్తూ, పార్టీ కోసం కష్టపడే సమర్థులైన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.నిర్దిష్ట కాలపరిమితిలో లక్ష్య సాధన:కమిటీల నిర్మాణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యతనిస్తూ, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచడం ద్వారా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ సమావేశంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు సూర్యప్రకాష్ రెడ్డి, కర్నూలు నగర మేయర్ బి.వై. రామయ్య, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక పాల్గొన్నారు. వీరితో పాటు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు మరియు భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలి







**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలోని ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా నిషేధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరపాలక కార్యాలయం నుండి ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీ వరకు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు చైతన్యం కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కౌన్సిల్ హాల్లో నమస్తే కార్యక్రమంలో భాగంగా మురుగునాళాలు, సెప్టిక్ ట్యాంకుల కార్మికులకు వ్యక్తిగత రక్షణ కిట్లను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలన్నారు. ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం నిత్య జీవితంలో ఒక భాగమైందని, ఏ ఇంట్లో చూసినా ఇవి ఎక్కువగా కనబడుతున్నాయన్నారు. రీ సైక్లింగ్‌కు ఉపయోగపడని ప్లాస్టిక్ సంచులు అతిగా వాడి ఎక్కువగా పడేస్తున్నారన్నారు. దీంతో భవిష్యత్తులో చాలా ప్రమాదం సంభవిస్తుందని పర్యావరణ హితులు హెచ్చరిస్తున్నారన్నారు. ప్రమాదకరమైన రసాయనాలను ఫ్లెక్సీ తయారీలో వాడుతున్నారని... ముఖ్యంగా క్యాడ్మియం, సీసం వాడకం వల్ల అవి భూమిలో కరిగిపోవడంలేదని తెలిపారు. దీంతో జంతువులు తెలియక ప్రమాదాల బారిన పడే అవకాశాలున్నాయన్నారు. ఏటా భారీ సంఖ్యలో పక్షులు, జీవులు ఈ ప్లాస్టిక్ బారిన పడి నశిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, ఎస్ఈ విష్ణుమూర్తి, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, కోఆర్డినేషన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి 'నోబెల్ రీసెర్చ్ స్ప్రింట్'కు కర్నూలు మెడికల్ విద్యార్థుల ఎంపిక

**ఢిల్లీ, బెంగళూరు సంయుక్త పోటీలో ప్రతిభ**

**రెండు బృందాల ఎంపికపై ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ హర్షం**

**కర్నూలు వైద్య కళాశాల కీర్తి కిరీటంలో మరో మైలురాయి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారు. ప్రతిష్టాత్మకమైన న్యూఢిల్లీ మరియు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రవేగ) సంయుక్తంగా నిర్వహించిన 'నోబెల్ రీసెర్చ్ స్ప్రింట్ 2025' ఐడియాథాన్‌కు కర్నూలు మెడికల్ కాలేజీకి చెందిన రెండు బృందాలు ఎంపికయ్యాయి. ఆరోగ్య రంగంలోని సమస్యలకు వినూత్న పరిష్కారాలు, పరిశోధనలపై వీరు చూపిన ఆసక్తి జాతీయ స్థాయి న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది.ప్రతిభ చాటిన వైద్య విద్యార్థులు: ఈ పోటీలో ఎంపికైన బృందాల్లో ఎంబీబీఎస్ రెండో సంవత్సరం విద్యార్థులు కె. నేహా, సాయి వెంకట్ రమణ, ముని సాకేత్ మరియు అఫ్జామ్ ఇక్బాల్ ఉన్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన అనేక దరఖాస్తులను పరిశీలించిన అనంతరం, వీరి వినూత్న ఆలోచనలకు ఈ అరుదైన అవకాశం దక్కింది.ప్రిన్సిపాల్ అభినందనలు:విద్యార్థుల ఘన విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషి, సృజనాత్మకతను ఆమె ప్రశంసించారు. కళాశాలలో పెరుగుతున్న పరిశోధన మరియు ఆవిష్కరణ సంస్కృతికి ఈ విజయం నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో వీరు దేశ ఆరోగ్య రంగానికి సేవ చేసే గొప్ప వైద్య శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.మార్గదర్శకులకు ప్రశంసలు:విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలిచిన అధ్యాపక బృందాన్ని కూడా ప్రిన్సిపాల్ కొనియాడారు. డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ రేణుకా దేవి, ప్రొఫెసర్ డాక్టర్ నాగ జ్యోతి, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కుసుమాబాయి మరియు బ్యాచ్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చక్రపాణిల మార్గదర్శకత్వం విద్యార్థుల విజయానికి తోడ్పడిందని తెలిపారు.

# అహింస, ధర్మం, నైతిక విలువలకు ప్రతీకగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణం ద్వారా అహింస, ధర్మం, నైతిక విలువలను ప్రపంచానికి చాటి చెప్పారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డి.ఆర్.వో వెంకట నారాయణమ్మ తదితరులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వారి చిత్రపటానికి పూలమాల వేసి, భక్తి శ్రద్ధలతో స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తనను బలవంతంగా వివాహం చేసుకోవాలనుకున్న రాజు విష్ణువర్ధనుడి కోరికను నిరాకరించి, దానివల్ల జరిగే యుద్ధాన్ని, రక్తపాతాన్ని నివారించడం కోసం, తన ప్రజల గౌరవాన్ని కాపాడటం, అహింస, ధర్మం, సత్యం అనే ఉన్నత విలువల కోసం ఆమె అగ్నిప్రవేశం చేసి, ఆత్మార్పణ చేసిన మహానుభావురాలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అని తెలిపారు. వాసవి మాత తన ఆత్మార్పణ ద్వారా అహింస, ధర్మం, మానవ గౌరవానికి ప్రతీకగా నిలిచిందని కలెక్టర్ కొనియాడారు..కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి మాత అమ్మవారి ఆత్మార్పణ రోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచాలి: అరుణ్ కుమార్ గాడి

**అక్షరాంధ్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని బిఎస్పీ డిమాండ్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



కర్నూలు జిల్లాలో నిరక్షరాస్యతను రూపుమాపి, అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని బిఎస్పీ జిల్లా ఇంచార్జి అరుణ్ కుమార్ గాడి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తూతూమంత్రంగా వద్దు:వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన 'అక్షరాంధ్ర' కార్యక్రమం జిల్లాలో తూతూమంత్రంగా సాగుతోందని ఆయన విమర్శించారు. కేవలం లెక్కల కోసం కాకుండా, క్షేత్రస్థాయిలో ఫలితాలు వచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రస్తుతం 1,61,914 మంది నిరక్షరాస్యులుగా ఉన్నారని, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందన్నారు.సమన్వయంతో ముందుకు:డీఆర్డీఏ మెప్మా మరియు విద్యా వలంటీర్లను సమన్వయం చేసుకుంటూ నిరక్షరాస్యులకు చదువు చెప్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధి అక్షరాస్యతతోనే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ కనీసం సంతకం చేసే స్థాయి నుండి చదవడం, రాయడం నేర్చుకునేలా ప్రోత్సహించాలని అరుణ్ కుమార్ గాడి పేర్కొన్నారు.

# సేంద్రియ సాగు వైపు రైతులు మళ్లాలి: సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

ఖమ్మం జిల్లా, జనవరి 20 (పల్లె వెలుగు):



నేలకొండపల్లిలో రైతులకు అవగాహన సదస్సు.రసాయనాల వల్ల నేల, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం.భూమి పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిదే నేలకొండపల్లిలోని సిద్ధార్థ యోగ విద్యాలయంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువులు, పురుగుల మందుల అధిక వినియోగం వల్ల నేల క్రమంగా విషతుల్యంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని ప్రభావం నేరుగా ప్రజల ఆరోగ్యంపై పడుతోందని పేర్కొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
బుధవారం 21-01-2026

# జిల్లా వ్యాప్తంగా నకిలీ వైద్యులపై ఉక్కు పాదం

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



జిల్లా వ్యాప్తంగా నకిలీ వైద్యులపై ఉక్కుపాదం మోపుతున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాలతో అక్రమ వైద్యులపై కఠిన చర్యలకు వైద్య శాఖ అధికారులు సిద్ధమయ్యారు.నకిలీ,ఆర్ఎంపీ వైద్యుల వల్ల ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరికలు జారీ చేశారు.అనుమతులు లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తే కేసులు నవెదు తప్పదని స్పష్టంచేశారు.ప్రత్యేక బృందాలతో ఆకస్మిక తనిఖీలు అక్రమ క్లినిక్‌లు సీజ్ చేయనున్నట్లు ప్రకటనలో తెలిపారు.నకిలీ వైద్యులపై సమాచారం ఇచ్చేవారికి పూర్తి రక్షణ ఉంటుందని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు.

# ధర్మాన్ని స్థాపించేందుకు అవతరించిన స్త్రీ మూర్తి కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**సమాజ శ్రేయస్సు కోసం,ధర్మ రక్షణ కోసం ఆత్మార్పణ చేసిన త్యాగమూర్తి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు.**

**జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ ఐపీఎస్**





**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సంధర్భంగా నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ ఐపీఎస్ అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం అంటే వాసవి మాత తన భౌతిక దేహాన్ని విడిచిపెట్టి, పరమాత్మలో లీనమైన పవిత్రమైన రోజు, ఆర్యవైశ్యులు ఈ రోజును అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. పురాణాల ప్రకారం, పార్వతీ దేవి పరమశివుడిని వివాహం చేసుకోవడానికి కన్యగా ఉండి ఘోర తపస్సు చేశారు. అయితే లోక కంటకుడైన బాణాసురుడిని సంహరించడం కోసం తన తపస్సు పూర్తి కాకముందే, భక్తుల కోరిక మేరకు శివకళ్యాణం జరగకుండా ఆగిపోయి, అమ్మవారు కన్యా రూపంలోనే ఉండిపోయారు.అమ్మవారికి కుంకుమార్చన, జలాభిషేకం, సామూహిక పారాయణాలు ఉంటాయి.వివాహం పూర్తి కాకపోయినా, తపస్సు అసంపూర్తిగా ఉన్నా, తన భక్తుల రక్షణ కోసం అక్కడే కొలువై ఉండాలని నిర్ణయించుకున్న ఆ మహా తల్లిని మనం పూజిస్తున్నాము. ఆమె ఆత్మార్పణకు గుర్తుగా కన్యకా పరమేశ్వరి రూపంలో వెలసి నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు ,సాయుధ బలగాల డిఎస్పి శ్రీనివాసులు ,రిజర్వు ఇన్స్పెక్టర్ లు మంజునాథ్,సురేశ్ బాబు, ఆర్.ఎస్.ఐ లు హర్షవర్ధన్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ మీడియాలో పల్లె వెలుగు దినపత్రికకు అగ్రస్థానం

**-పల్లె వెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన నంద్యాల ట్రాఫిక్ సిఐ చాంద్ భాష.**




**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

డిజిటల్ మీడియాలో పల్లె వెలుగు దినపత్రిక అగ్రస్థానంలో ఉందని నంద్యాల ట్రాఫిక్ సిఐ చాంద్ భాష తెలిపారు. నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించి ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సాంకేతిక రంగాన్ని ఆదిపుచ్చుకొని డిజిటల్ మీడియాలో పల్లె వెలుగు దినపత్రిక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు. పల్లె వెలుగు దినపత్రిక అత్యున్నత స్థాయికి ఎదగడం హర్షించదగ్గ విషయం అన్నారు. పల్లె వెలుగు దినపత్రిక పాఠకుల మనసులో చెరగని ముద్ర వేసుకుందని అన్నారు. పల్లె వెలుగు దినపత్రిక ప్రధాన పత్రికలతో పోటీపడుతూ, డిజిటల్ మీడియా ముందుకు దూసుకు వెళుతుందని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ, ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి ప్రజల ముందుకు ఉంచుతుందని అన్నారు. ప్రతిరోజు రాజకీయ వార్తలు ఇతర ప్రాధాన్యం కలిగిన వార్తలను ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం పల్లె వెలుగు దినపత్రిక జర్నలిస్టులకు సాధ్యమైందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ట్రాఫిక్ సిఐ తో పాటు సిబ్బంది పాల్గొని పల్లె వెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.?

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**వార్డుల వారీగా ప్రగతి పనుల పురోగతిపై సమీక్ష**

**హాజరైన ఇంజనీరింగ్, అకౌంట్స్, అమినిటీస్ కార్యదర్శులు**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలో వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, జాప్యానికి ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఇంజనీరింగ్, అకౌంట్స్, అమినిటీస్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వార్డుల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు.నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభించి, నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేలా అమినిటీస్ కార్యదర్శులు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ స్పష్టం చేశారు. పనుల్లో అనవసర జాప్యం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి అభివృద్ధి పనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పనులు దక్కించుకుని పనులు ప్రారంభించని గుత్తేదారులకు నోటిసులు జారీ చేయాలని, స్పందించకపోతే రద్దు చేసేయాలని స్పష్టం చేశారు. పనుల నమోదు, బిల్లుల సమర్పణ, చెల్లింపుల ప్రక్రియలు సకాలంలో పూర్తయ్యేలా అకౌంట్స్ విభాగం సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. విభాగాల మధ్య సమన్వయం లోపించకుండా ఇంజనీరింగ్, అకౌంట్స్ విభాగాలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో చేపట్టిన పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.(కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, సూపరింటెండెంట్ మంజూర్ బాష, డిఈఈలు, ఏఈలు, అకౌంట్స్ విభాగ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ యూనిట్ కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర కన్సాలిటెంట్





**బండిఆత్మకూరు పల్లెవెలుగు జనవరి 20:**

జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమం లో భాగంగా మలేరియా శాఖకు చెందిన రాష్ట్ర కన్సల్టెంట్ ఎస్ రామచంద్రుడు మంగళవారం నంద్యాల జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని నందికొట్కూరు ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, బనగానపల్లి,బేతంచెర్ల, డోన్ సబ్ యూనిట్ కేంద్రాలను రామచంద్రుడు తనిఖీ చేశారు. ముందుగా నందికొట్కూరులో సబ్ యూనిట్ కేంద్రాన్నితనిఖీ చేసిన పిదప, ఆత్మకూర్ యూనిట్ కేంద్రాన్ని పరిశీలించారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ చికెన్ గున్యా బోదకాలు తదితర వ్యాధులకు వినియోగించే యంత్రాలను మందులను పరిశీలించారు స్టాకులను సైతం పరిశీలించి దోమల నివారణకు గాను వినియోగించే చేతిపంపులను కన్సల్టెంట్ రామచంద్రుడు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత ఏడాది డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలిన ప్రాంతాలను గుర్తించి, మలేరియా కేసులు నమోదైన సంఘటనను దృష్టిలో పెట్టుకుని ఆ ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర కన్సల్టెంట్ రామచంద్రుడు వెంట జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు, జిల్లా మలేరియా నాయకులు కే సత్యనారాయణ నందికొట్కూరు ఆత్మకూరు సబ్ యూనిట్ అధికారులు రామకృష్ణయ్య కృష్ణారెడ్డి మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో డిఈఓ జనార్ధన్ రెడ్డి

**-బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 20:**



జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈవో నేరుగా బండి ఆత్మకూరుకు వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డిఈఓ మాట్లాడారు. మార్చి 16 నుండి జరిగే పరీక్షలలో విద్యార్థిని విద్యార్థులందరూ చక్కగా రాసి 100కు 100 శాతం ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గ్రేడింగ్ విధానాల గురించి ఉపాధ్యాయులతోను డీఈవో మాట్లాడారు. విద్యార్థులందరూ కష్టపడి చదివేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు డీఈవో సూచించారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నూర్జహాన్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నెమళ్ళకుంటకు ఆర్వో ప్లాంట్ మంజూరు చేసిన కలెక్టర్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 20 :-**




బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమళ్ల కుంట చెంచుగూడెంలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు గాను కలెక్టర్ రాజకుమారి గనియ మంజూరు చేశారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దేరెడ్డి సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో గ్రామీణ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీనరసింహ ఈ విషయాన్ని వెల్లడించారు. గూడెంలో ప్లాంట్ ఏర్పాటుకు గాను జిల్లా కలెక్టర్ 3.4 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఆర్ఓ ప్లాంట్ నిర్మాణాన్ని పది రోజుల లోపల పూర్తి చేస్తామని లక్ష్మీ నరసింహ పేర్కొన్నారు. ప్రస్తుతం వేసవి ప్రారంభమవుతున్న కారణంగా గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఆయా గ్రామపంచాయతీలో సర్పంచులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. 15వ ఆర్థిక సంఘానికి సంబంధించి నిధులు మంజూరయ్యాయి అన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సర్పంచులు శ్రద్ధ వహించి ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# నంద్యాల జిల్లాలో దేశంలోనే అతిపెద్ద 600/1200 మెగావాట్ల సింగిల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్







**-అత్యవసర సమయాల్లో నగరాలకు తక్షణ విద్యుత్ సరఫరాకు కీలకంగా నిలవనున్న ప్రాజెక్ట్.**

**-డిసెంబర్ నాటికి ప్రాజెక్టు ప్రారంభానికి లక్ష్యం.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందే దిశగా దేశంలోనే అతిపెద్ద 600/1200 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన సింగిల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బి ఈ ఎస్ ఎస్) ఏర్పాటు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ ఇ సి ఐ) ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో ఏర్పాటు కానున్న భారీ బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఎస్ ఇ సి ఐ డైరెక్టర్ శివకుమార్, డిప్యూటీ మేనేజర్లు శుభమ్ మిశ్రా, రోహిత్ చౌహాన్ సంబంధిత తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామంలో 38.4 ఎకరాల విస్తీర్ణంలో ఎస్ ఇ సి ఐ ద్వారా 600/1200 మెగావాట్ల సామర్థ్యంతో బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్ట్ స్థాపనకు భారత ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలోనే అతిపెద్ద బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టు నంద్యాల జిల్లాకు రావడం గొప్ప గౌరవమని, ఇది రాష్ట్రానికే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా నంద్యాల జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తుందని అన్నారు. డిసెంబర్ నాటికి ప్రాజెక్టును ప్రారంభించాలనే లక్ష్యంతో ఎస్ ఈ సి ఐ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొంటూ, ప్రాజెక్టు వేగవంతంగా పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. భారీ గ్రీన్ ప్రాజెక్టుల ద్వారా జిల్లాకు పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం వల్ల జిల్లా ఆర్థికాభివృద్ధి వేగంగా జరుగుతుందని, తద్వారా స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి ( జి ఎస్ డి పి) గణనీయంగా పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే, ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసిన జిల్లాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కూడా అదే దిశగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్ ఇ సి ఐ డైరెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ, చాలా తక్కువ సమయంలో భూకేటాయింపు పూర్తిచేసి ప్రాజెక్టుకు అనుకూల వాతావరణం కల్పించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను ప్రత్యేకంగా అభినందించారు. ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు సకాలంలో మంజూరు కావడంలో జిల్లా కలెక్టర్ సమర్థ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేయడంలో నంద్యాల జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం, వేసవి కాలంలో లేదా అత్యవసర పరిస్థితుల్లో దేశంలోని ప్రధాన నగరాలకు విద్యుత్ కోతలు లేకుండా తక్షణమే 1200 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడమేనని ఆయన వివరించారు. పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర, పవన శక్తుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, అవసరమైనప్పుడు విద్యుత్ నిల్వ చేసి, అవసరమైన సమయాల్లో గ్రిడ్‌కు సరఫరా చేసేలా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టును నిర్ణీత గడువులో మరింత వేగవంతంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో పరిష్కరించాల్సిన కీలక అంశాలను ఎస్ ఇ సి ఐ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా 665 కేవీ టవర్ల స్థల మార్పిడి, 765 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ మార్పిడి, ప్రాజెక్ట్ విస్తరణ కోసం అదనపు ప్రభుత్వ భూమి కేటాయింపు, అలాగే ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకునేందుకు అవసరమైన రహదారి సౌకర్యాల మెరుగుదల వంటి అంశాలను వారు ప్రస్తావించారు. ఈ సమస్యలన్నింటిపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇదే సందర్భంగా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బి ఈ ఎస్ ఎస్) ప్రాజెక్ట్ ప్రాధాన్యతను కూడా అధికారులు వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పునరుత్పాదక శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, పీక్ అవర్స్‌లో విద్యుత్ సరఫరా నిరంతరంగా అందించడం, గ్రిడ్ స్థిరత్వాన్ని పెంపొందించడం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో కూడా నిరాఘాటంగా విద్యుత్ అందించే సామర్థ్యం ఈ ప్రాజెక్ట్‌కు ఉందని, కాలుష్యరహిత గ్రీన్ ఎనర్జీ పరిష్కారంగా ఇది భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, డోన్/బనగానపల్లె ఇన్‌చార్జి ఆర్డీఓ నరసింహులు, పరిశ్రమల శాఖ జీఎం మహబూబ్ బాషా, నేడ్క్యాప్ అధికారి వీరేంద్రతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంఘం రాష్ట్ర నాయకులు అప్పలరాజు పై పీడీ యాక్ట్ ను ఎత్తివేయాలి

**మాభూమి మా హక్కు అని పోరాటం చేస్తున్న రైతుల పక్షాన సిపిఎం పోరాడుతుందని కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు ఎం అప్పలరాజు పై అక్రమంగా పెట్టిన పిడి చట్టాన్ని ఎత్తివేయాలి. అప్పలరాజును తక్షణమే జైలు నుండి విడుదల చేయాలని, ఏలూరు జిల్లా బుట్టయిగూడెం గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధం అపాలని కోరుతూ సిపిఎం కార్యాలయం లో మాభూమి- మా హక్కు, అక్రమంగా పెట్టిన కేసులను రద్దు చేసుకుని పీడియాక్ట్ ను ఉపసంహరించుకోవాలని పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, వి యేసురత్నం, జిల్లా నాయకులు లక్ష్మణ్ ,బాల వెంకట్ ,ఎమ్మార్ నాయక్, సీనియర్ నాయకులు తోటమద్దులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగం మండల నాయకులు కృష్ణ లు పాల్గొనడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టీ. రమేష్ కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు ఎం. అప్పలరాజుపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా పి. డి. చట్టం పెట్టి 2025 డిసెంబర్ 24 నుండి విశాఖ సెంట్రల్ జైలు లోనిర్బంధించింది. గంజాయి వ్యాపారులు, మానవ అక్రమ రవాణా చేసే వ్యక్తులు, భూ కబ్జాదారులు, గూండాలు, రౌడీలపై పెట్టాల్సిన పీ.డీ. చట్టాన్ని రైతు నాయకుడు ఎం. అప్పలరాజు పై ప్రయోగించి జైల్లో నిర్బంధించటాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నదని, అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ వల్ల సముద్ర తీర ప్రాంతం కాలుష్య కారకంగా మారుతుంది. మత్స్య సంపద దెబ్బతింటుంది. మత్స్యకారులు ఉపాధి కోల్పోతారు. ప్రజలు, రైతుల ఆమోదం లేకుండా వ్యవసాయ భూములను పరిశ్రమల నిర్మాణానికి తీసుకోకూడదని 2013 భూసేకరణ చట్టం చెపుతున్నది. దానికి విరుద్ధంగా మిట్టల్ స్టీల్ పరిశ్రమ కొరకు, నిస్సాన్ స్టీల్ కొరకు వ్యవసాయ యోగ్యమైన రైతుల భూములను బలవంతంగా తీసుకోవడాన్ని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు వ్యతిరేకిస్తున్నారు. వారికి అండగా ఉన్నాడన్న అక్కసు తో రైతు నాయకుడు అప్పలరాజు పై ప్రభుత్వం పి.డి.చట్టాన్ని ప్రయోగించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించే దిశగా కాకుండా నిరంకుశంగా నిర్బంధాన్ని ప్రయోగించి ప్రజా ఉద్యమాలను అణిచివేయాలని ప్రయత్నం చేస్తున్నది. ఇది ఏ మాత్రం సరైనది కాదు. అప్పలరాజు విషయంలో రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును, చట్టం పరిధిలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కును రాష్ట్ర ప్రభుత్వం పీడి చట్టం ప్రయోగించడం ద్వారా కాలరాస్తున్నది. ఈ రకమైన నిరంకుశ వైఖరిని మానుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే అప్పలరాజు పై పెట్టిన పీ.డీ. చట్టాన్ని రద్దు చేయాలని, జైలు నుండి విడుదల చేయాలని కోరారు. ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన బుట్టాయిగూడెం మండలం ఇనుమూరు గ్రామంలో 1/70 చట్టానికి భిన్నంగా గిరిజన రైతుల సాగులో ఉన్న భూములలో వేసిన మొక్కజొన్న ఇతర పంటలను బుట్టాయిగూడెం తాసిల్దార్, ఎస్సై, పోలీసులు కలిసి ట్రాక్టర్ తో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సైని ప్రశ్నించిన గిరిజనుల పైన ఎస్సై భౌతికంగా దాడి చేశాడు. మహిళలు అని చూడకుండా మగ పోలీసులే మహిళలను జాకెట్లు చింపి చేయి పట్టుకుని పక్కకు లాగివేశారు. అడ్డువచ్చిన గిరిజన రైతులను లాఠీతో కొడితే తల పగిలి రక్తగాయమైంది. ఈ ఘటనలో దౌర్జన్యం చేసిన పోలీసుల మీద, రెవెన్యూ అధికారుల మీద ఎలాంటి చర్య తీసుకోకపోగా గిరిజనులపైనే తప్పుడు కేసు నమోదు చేశారు. విశాఖపట్నం లో విద్యార్థి సంఘాల కార్యకర్తలపై రౌడీ షీట్ ఓపెన్ చేశారు. ఈ రకంగా అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు అప్పలరాజు పై పెట్టిన పి. డి. చట్టం, ఏలూరు జిల్లా ఇనుమూరు గిరిజనులపై అక్రమంగా పెట్టిన కేసులు, విద్యార్థులపై పెట్టిన రౌడీషీట్లను అన్నింటిని ఎత్తివేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# జాతీయ స్థాయి కవితా పోటీల్లో నంద్యాల రచయితకు ద్వితీయ బహుమతి

**-నంద్యాల కవికి ద్వితీయ బహుమతి**

**నంద్యాల . జనవరి 20 . (పల్లె వెలుగు ):**



రవళి మాస పత్రిక మరియు శ్రీ రాయపోలు సత్యప్రసాద్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి కవితా పోటీల్లో నంద్యాలకు చెందిన ప్రముఖ రచయిత కొప్పుల ప్రసాద్ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఆయన రాసిన “చూపుడు వేలి ప్రశ్న” అనే కవితకు ఈ గౌరవం దక్కింది. ఈ పోటీల వివరాలను రవళి పత్రిక నిర్వాహకులు రాము వెల్లడిస్తూ.. దేశవ్యాప్తంగా దాదాపు 800కు పైగా కవితలు వచ్చాయని తెలిపారు. వాటిలో అత్యుత్తమమైన 9 కవితలను ఎంపిక చేశామని, అందులో కొప్పుల ప్రసాద్ కవిత ద్వితీయ స్థానంలో నిలిచి నగదు బహుమతికి ఎంపికైందని ఆయన పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో నంద్యాల పేరును చాటిన కొప్పుల ప్రసాద్ ను పలువురు సాహితీ మిత్రులు,, న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, ప్రముఖ శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ ఉదయ్ శంకర్, డాక్టర్ సహదేవుడు, అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర మరియు పలువురు తెలుగు పండితులు, పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు.?

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూటమి నేతలు

**ఒంటిమిట్ట జనసేన సీనియర్ నాయకుడ్. కిరణ్ స్వామి**

**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి:**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడా విజయ శేఖర్ రెడ్డి పెదబాబు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఒంటిమిట్ట సిద్దోటం మండల నాయకులు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు ఆయన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం కూటమి ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారని రాబోయే రోజులలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక విధి విధానాలను పాటిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత మన ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడుకి దక్కిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ( పెదబాబు) ఈ సందర్భంగా తెలియజేశారు ప్రతి కార్యకర్తకు నా అభిమానులకు ప్రజలకు తాను ఉంటానని జన్మదిన వేడుకల్లో భాగంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జనసేన సీనియర్ నాయకుడు యనమదాల కిరణ్ స్వామి. టిడిపి సీనియర్ నేత బాలినేని సుబ్బరాయుడు. టిడిపి సీనియర్ నాయకుడు మెటికల చెనరాయుడు, సుబ్బారెడ్డి మరియు భారీ ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.ద

# ఆత్మహత్య చేసుకుని చనిపోయిన బాల వేణి అంజి గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల వెంకన్న

**-ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటానని హామీ**

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జనవరి 20**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన బాలవేణి అంజి గౌడ్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా విషయాన్ని తన సన్నిహితుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు ( నవత వెంకన్న ) మంగళవారం బాధితుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందించి..ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీనిచ్చారు. ఆత్మహత్య చేసుకున్న బాలవేణి అంజి గౌడ్ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్లపల్లి సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మేదరమెట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొనుకటి అరవింద్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు బాలవేణి వీరస్వామి గౌడ్, బాలవేణి శ్రీనివాస్ గౌడ్, కట్ల స్వామి, కట్ల భాస్కర్, మాటూరి రాజమౌళి, బాలవేణి రవి గౌడ్, గట్టు రాజమౌళి గౌడ్, పెంతల దేవేందర్ తదితరులున్నారు.

# నితిన్ నబిల్ కు అభిరుచి మధు అభినందనలు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన గౌరవనీయులు నితిన్ నబిల్ కి బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంలో నితిన్ నబిల్ నాయకత్వం కీలకంగా నిలుస్తుందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, జాతీయవాద భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయనకు విశేష అనుభవం ఉందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న వేళ, జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిల్ పార్టీకి మరింత శక్తిని అందిస్తారని అభిరుచి మధు విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ నంద్యాల జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, పార్టీకి రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# పన్నులే ప్రగతికి పునాది

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





ప్రజలు చెల్లించే పన్నులే నగర ప్రగతికి పునాది అని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. మంగళవారం అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కొత్త బస్టాండ్, బి.క్యాంపు, తదితర ప్రాంతాల్లో మొండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఆర్‌ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్‌ఐలు భార్గవ్, తిప్పన్న, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.
సీజ్ చేసిన వారి వివరాలు:పేరు: ఎన్. పెద్ద యెల్లప్ప అసెస్మెంట్ నెంబర్: 1016004397 బకాయి: ₹1,03,858 పేరు: బి. ఇబ్రాహీం సాహెబ్ అసెస్మెంట్ నెంబర్: 1016030701 బకాయి: ₹34,696
పేరు: జి. విజయ భాస్కర్ రెడ్డి అసెస్మెంట్ నెంబర్: 1016059061 బకాయి: ₹3,41,100 పేరు: మొహమ్మద్ ఇస్మాయిల్ అసెస్మెంట్ నెంబర్: 1016005821 బకాయి: ₹80,406
పేరు: మెహబూబ్ అలీ ఖాన్ అసెస్మెంట్ నెంబర్: 1016054600 బకాయి: ₹3,77,104 పేరు: మెహబూబ్ అలీ ఖాన్ అసెస్మెంట్ నెంబర్: 1016054599 బకాయి: ₹56,028
పేరు: డి. సుజాత విక్రమ్ అసెస్మెంట్ నెంబర్: 1016068759 బకాయి: ₹7,91,430 పేరు: కాంచి రాఘవేంద్ర కడిమిసెట్టి వెంకట సాయి రత్న అసెస్మెంట్ నెంబర్: 1016068756 బకాయి: ₹3,89,019
పేరు: డి. విజయ విక్రమ్ అసెస్మెంట్ నెంబర్: 1016073553 బకాయి: ₹3,33,419 పేరు: డి. విజయ విక్రమ్ అసెస్మెంట్ నెంబర్: 1016068755 బకాయి: ₹3,19,372 పేరు: డి. విజయ విక్రమ్ అసెస్మెంట్ నెంబర్: 1016073557 బకాయి: ₹2,26,952
పేరు: డి. విజయ విక్రమ్ అసెస్మెంట్ నెంబర్: 1016073558 బకాయి: ₹1,93,380

# స్మశానానికి దారి ఏర్పాటు చేస్తాం ప్రజలు అధైర్య పడవద్దు:రవీంద్రారెడ్డి

కాశి నాయన జనవరి 20 ( పల్లె వెలుగు)



కాశినాయన మండలం మిద్దెల ఎస్సీ కాలనీలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నారు. వారిలో ఎవరైనా మరణిస్తే పంట పొలాల గట్టుమీద, నీటి గుంటల మీద వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని సోమవారం కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేయడం తో పలు వార్త కథనాలు వచ్చాయి. ఈ విషయంపై టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి మండల తాసిల్దార్ వెంకటసుబ్బయ్య తో కలసి స్మశానానికి వెళ్లే దారిని పరిశీలించారు.ఎవరైనా మరణిస్తే ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఆయనకు విన్నవించుకున్నారు. ఎవరు అధైర్య పడవద్దని సంబంధిత అధికారులతో చర్చించి మీ సమస్యను పరిష్కార దిశగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్మశానానికి వెళ్లే దారి గురించి విచారణ చేపట్టి వేగంగా తమకు నివేదిక అందిస్తే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తామని అధికారులకు తెలిపారు. వెంటనే స్పందించి స్మశాన సమస్యను తెలుసుకునేందుకు స్వయంగా ప్రజల వద్దకు వచ్చిన రవీంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, వీఆర్వో,సర్వేయర్,టీడీపీ నాయకులు పోలిరెడ్డి,తదితరులు ఉన్నారు.

# న్యాయవాదులకు మధ్యవర్తిత్వంపై శిక్షణ: రెండో రోజుకు చేరిన కార్యక్రమం






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

న్యాయ వివాదాలను సామరస్యపూర్వక పరిష్కరించుకునేలా ప్రోత్సహించేందుకు న్యాయవాదులకు నిర్వహిస్తున్న 'మధ్యవర్తిత్వం' శిక్షణ కార్యక్రమం మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యాలయంలో ఈ 40 గంటల శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్ది, సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చెన్నై నుంచి విచ్చేసిన ప్రముఖ మధ్యవర్తిత్వ శిక్షకులు ఆర్. రత్న తార, జి. శశి దేవిలు రెండో రోజు శిక్షణలో భాగంగా మధ్యవర్తిత్వంలోని మెళకువలు, చట్టపరమైన అంశాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లాల నుంచి ఎంపికైన న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కోర్టులపై కేసుల భారాన్ని తగ్గించడంలో మధ్యవర్తుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

# దళితుల భూములు జోలికొస్తే క్రిమినల్ కేసులు పెడతాం

సాగు అనుభవంలో ఉన్నా లేకపోయినా
దళితుల భూములు దళితులకే చెందాలి
రీసర్వే పేరుతో దళితుల భూముల్లో మోసం చేస్తే సహించం-సమతా సైనిక్ దళ్
పోలీసు వారు కూడా దళితులకు సహకరించి సమన్యాయం చేయాలని
రెవిన్యూ ఉన్నతాధికారులు మరియు సర్వేయర్లపై
ప్రత్యేక నిఘ సమతా సైనికులు
సమత సైనిక్ దళ్ నాయకులు రంగయ్య,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి20





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ రిసర్వే విస్తృతంగా జరుగుతున్న క్రమంలో దున్నుకున్న వాడిదే భూమి అన్నట్టుగా కొందరు రెవెన్యూ అధికారులు అగ్రకులాలకు వత్తాసు పలుకుతూ దళితుల భూములు కొలతల్లో మార్పులు చూపిస్తున్నారు. రాజకీయ అండదండలు మరియు డబ్బు అహంకారం ఉన్నవారికి రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతూ దళితుల భూముల్లో సాగు ఉన్నంతవరకే రిపోర్ట్ తీసుకుని మిగిలిన భూమిని పక్క పొలం వారికి ఎక్కించి సాగులో లేరని వ్యంగ్యంగా మాట్లాడడం సబబు కాదని హెచ్చరించారు. దళితులను పదే పదే తమ కార్యాలయాలకు తిప్పుకుంటూ వారి సమయాన్ని వృధా చేయడమే కాకుండా తీవ్ర ఇబ్బందులు మనోవేదనకు గురి చేస్తు గ్రామాల్లో మధ్యవర్తిత్వ దళారుల చేతిలో నలిగిపోతున్నారని కాస్తో కూస్తో సంపాదించుకున్న సొమ్మును సైతం దళారులు మరియు అధికారుల చేతిలో పెట్టిన న్యాయం జరగడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా అధికారులకు దళారులకు వ్యాపారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి అనుభవంలో ఉన్న లేకపోయినా దళితుల భూమి దళితులకే చెందేట్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలని సమతా సైనిక్ దళ్ రంగయ్య గారు డిమాండ్ చేశారు. నిరుపేద దళితులను టార్గెట్ చేసుకొని కొనసాగుతున్న ఈ అక్రమ రీసర్వే లను అవసరమైతే అడ్డుకుంటామని రంగయ్య తెలిపారు. పోలీసు వారు కూడా దళితుల భూమి పట్ల సహకరించి సమన్యాయం చేయాలని తెలిపారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రభుత్వ భూములు కూడా రక్షణ లేకుండా పోయిందని ప్రస్తుత రీసర్వే లో భూమి ఎలా తక్కువ చూపిస్తారని ప్రశ్నించారు. రికార్డుల ప్రకారం దళితులకు ఎంత భూమి ఉందో అంత భూమికే రిసర్వ్ చేసే రిపోర్ట్ ఇవ్వాలని సమతా సైనిక్ దళ్ సైనికులు డిమాండ్ చేశారు. రైతుల పేదరికమే అధికారులకు అలుసుగా అనిపించింది కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా సమతా సైనిక్ దళ్ సైనికులతో సర్వే చేస్తున్న అధికారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అక్రమాలకు పాల్పడినట్టు ఆధారాలు దొరికితే ఎవ్వరిని వదిలే ప్రసక్తే లేదని ఈ విషయం అధికారులు గుర్తించుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం మారిన కాల పరిమితిలో సమాచార హక్కు చట్టం ద్వారా ఇప్పటికే ఆన్లైన్ మ్యుటేషన్లు మరియు రద్దుపరిచిన మ్యుటేషన్ల వివరాలు ఆన్లైన్ ఈ పాసు పుస్తకాలు వివరాలు అన్ని రెవెన్యూ ఆఫీసుల నుండి సమతా సైనిక దళ్ సేకరించిందని ఇకపై దళితులను హింసించిన మనోవేదనకు గురిచేసిన రెవిన్యూ అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందని రంగయ్య తెలిపారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కి సమతా సైనిక్ దళ్ తరపున లేఖ రాస్తున్నట్టు రంగయ్య తెలిపారు. నిజంగా అన్యాయం జరిగిన రైతులు సమతా సైనిక్ దళ్ ను ఆశ్రయించవచ్చని రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం సాగిస్తామని రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సమతా సైనికులు దళిత నాయకులు పాల్గొన్నారు.

# డిజిటల్ మీడియాలో పల్లె వెలుగు దినపత్రికకు అగ్రస్థానం

## పల్లె వెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన నంద్యాల ట్రాఫిక్ సిఐ చాంద్ భాష.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.



డిజిటల్ మీడియాలో పల్లె వెలుగు దినపత్రిక అగ్రస్థానంలో ఉందని నంద్యాల ట్రాఫిక్ సిఐ చాంద్ భాష తెలిపారు. నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించి ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సాంకేతిక రంగాన్ని ఆదిపుచ్చుకొని డిజిటల్ మీడియాలో పల్లె వెలుగు దినపత్రిక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు. పల్లె వెలుగు దినపత్రిక అత్యున్నత స్థాయికి ఎదగడం హర్షించదగ్గ విషయం అన్నారు. పల్లె వెలుగు దినపత్రిక పాఠకుల మనసులో చెరగని ముద్ర వేసుకుందని అన్నారు. పల్లె వెలుగు దినపత్రిక ప్రధాన పత్రికలతో పోటీపడుతూ, డిజిటల్ మీడియా ముందుకు దూసుకు వెళుతుందని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ, ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి ప్రజల ముందుకు ఉంచుతుందని అన్నారు. ప్రతిరోజు రాజకీయ వార్తలు ఇతర ప్రాధాన్యం కలిగిన వార్తలను ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం పల్లె వెలుగు దినపత్రిక జర్నలిస్టులకు సాధ్యమైందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ట్రాఫిక్ సిఐ తో పాటు సిబ్బంది కానిస్టేబుల్స్ ప్రసాద్ ఆచారి, శివశంకర్, హోంగార్డ్స్ నాగేశ్వర్ రెడ్డి, నాగయ్య పాల్గొని పల్లె వెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలి

**పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.**
**బెల్ట్ షాపులను పూర్తిగా నివారించాలి.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**
**మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు.జిల్లా ఎస్పి సునీల్ షేరాన్ ఐపీఎస్.**







పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.
జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన ( ఎన్ సి ఓ ఆర్ డి) జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షేరాన్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకంపై జిల్లాలోని పాఠశాలల, కళాశాలల నుంచి ఏవైనా ఫిర్యాదులు వచ్చాయా అనేది పరిశీలించాలన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విస్తృతంగా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా పోలీస్ విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వాటిని వాడితే వచ్చే దుష్పరిమాణాలపై ఎక్సైజ్, సెబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులను గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో బెల్టు షాపుల నివారణకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పాములపాడు మండలంలో బెల్ట్ షాపులు అధికంగా ఉన్నాయని వీటిని పూర్తిగా నివారించాలన్నారు. నాటు సారా తయారు చేస్తున్న చెంచుతాండాలు మారుమూల గ్రామాల ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి నాటు సారా తయారీ నుంచి వారిని పూర్తిగా విముక్తి పరచాలన్నారు. నందికొట్కూరు మండలంలోని షికారు కాలనీవాసులకు ఉపాధి అవకాశాలు కల్పించి నాటు సారా తయారీని నివారించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలకు దగ్గరలో ఉన్న బ్రాందీ షాపులను ఇతర ప్రాంతాలకు తరలించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పి సునీల్ షేరాన్ మాట్లాడుతూ....వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు రెవెన్యూ ఇతర శాఖల అధికారులు సహకరించాలన్నారు.జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ల పరిదిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి ఇతర మత్తు పదార్థాలపై దాడులు నిర్వహించి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి తమకు తెలియజేయాలన్నారు. అన్ని విద్యాసంస్థలు కళాశాలల్లో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సంబంధిత కళాశాలల యాజమాన్య కమిటీలకు సూచించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్,పోలీసు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీఈవో, ఐసిడిఎస్ బీసీ, ఎస్సీ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# కరెంట్ ఆఫీస్ వద్ద రోడ్డు ప్రమాదం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 20:



బండి ఆత్మకూర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో దాసరి సుబ్బరాయుడు (58) అనే వ్యక్తి రక్త గాయాలకు గురయ్యాడు. బండి ఆత్మకూర్ , కొత్తకోట్టాల కాలనీలో విద్యుత్ స్తంభాలకు సంబంధించి గుంతలు త్రవ్వి ట్రాక్టరు ఆగరు విద్యుత్ సబ్టేషన్ చేరుకుంటున్న సమయంలో, చర్చి సమీపంలో పొలాన్ని పరిశీలించి మోటార్ సైకిల్ పై వస్తున్న దాసరి సుబ్బరాయుడు ట్రాక్టర్ ఆగరుకు గుద్దుకోవడంతో కిందపడ్డాడు. దీంతో సుబ్బరాయుడు రక్తగా యాలకు గురి అయ్యాడు. ఈ విషయాన్ని చూసి అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్కో ఏ ఈ కంబగిరి, విద్యుత్ సిబ్బంది 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. బాధితున్ని వెంటనే అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తమై నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఆదిత్యుడే ఆదిదేవుడు

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.**



నందికొట్కూరు. జనవరి 20 (పల్లె వెలుగు ):



సకల ప్రాణులలో జీవశక్తిని నింపే చైతన్య ప్రధాత సూర్యభగవానుడేనని, ప్రతి జీవరాశిలో సూర్యుని తేజస్సు ప్రవేశిస్తేనే సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నందు మంగళవారం ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిరాజ, డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి శ్రీమద్రామాయణంలో శ్రీరాముడు చేసిన ఆదిత్య ఉపాసన, సూర్యభగవానుని మహిమలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నాగభూషణ శర్మ, అర్చకులు సురేశ్ స్కాలర్స్ పాఠశాల కరెస్పాండంట్ కాళ్ళురి లక్ష్మి, ధార్మిక సంస్థల ప్రతినిధులు అల్వాల బాలయ్య, హేమలత జి.భాస్కర రెడ్డి, బి. రమణ రెడ్డి, శెట్టి రవీంద్ర ప్రసాద్, బి.సురేశ్, కాంతారెడ్డి, మోహన్ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డి,పుల్లారెడ్డి, రమణయ్య, రామిరెడ్డి, , రాముతో పాటు ఆదిత్య హృదయం పారాయణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన మూడవ తరగతి విద్యార్థిని.కె నాగసారిక

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.





నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన మూడవ తరగతి విద్యార్థిని కె. నాగసారిక (తండ్రి : కె. సుబ్బారాయుడు) వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించి పాఠశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టర్ చాంబర్ లో కె. నాగసారిక విద్యార్థినిని ఘనంగా సత్కరించి అభినందించారు. కేవలం 28 సెకన్లలో 100 హిందీ పదాలను అత్యంత వేగంగా ఉచ్చరించి ఈ ప్రతిష్టాత్మక రికార్డును సాధించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విజయం నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని తెలిపారు.

# గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ-నారీ సి ఆర్ పి,లకు శిక్షణ కార్యక్రమం






రుద్రవరం. పల్లె వెలుగు :
మండల కేంద్రంలోని రుద్రమదేవి మండల మహిళా సమైక్య కార్యాలయంలో మంగళవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ఫ్) పంచాయతీ రాజ్ మరియు గ్రామాభివృద్ధి శాఖ నిర్మాణ సారథ్యంలో ఈ-నారీ సి ఆర్ పి లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు వెలుగు ఏపిఎం వసంత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణలో డ్వాక్రా మహిళలకు మరో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ- నారీ పేరుతో కొంతమందిని నియమించడానికి వివిధ అంశాలపై డ్వాక్రా మహిళ సంఘాల లోని సభ్యులకు నేడు వెలుగు సిసి లు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. డ్వాక్రా మహిళా సంఘాల లోనే ఈ అర్హత లు కలిగి వారికి వయస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి 10వ తరగతి ఉత్తీర్ణురాలై ఆండ్రాయిడ్ ఫోను కలిగి ఉపయోగించడం వచ్చి ఉండాలి. ఈ అర్హతలు కలిగిన వారిని పొదుపు సంఘాల సభ్యులు అంగీకరించిన అనంతరం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మన డబ్బులు మన లెక్కలు అనే యాప్ లో పొదుపు సంఘాల కు సంబంధించిన బ్యాంకు లావాదేవీలు పలు అంశాలను ఈ -నారీ సి ఆర్ పి లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ అనంతరం వీరిని గ్రామైక్య సంఘం లోని 10 పొదుపు సంఘాల కు ఒక ఈ-నారిని ఎన్నుకొని ఈ పొదుపు సంఘాల కు సంబంధించిన వివరాలను సభ్యులకు మరియు లీడర్ కు అందజేయాల్సిన బాధ్యత ఈ- నారి సిఆర్ పి లకు మాత్రమే ఉంటుందన్నారు. డ్వాక్రా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు ఆర్థికంగా అండగా ఉండటంతో పాటు డబ్బును పొదుపు చేసుకునే లా ప్రత్యామ్నాయ ఆదాయాలను మరియు వనరులను కల్పించడం కోసమే ఈ -నారి సి ఆర్ పి లను ఎన్నుకొని జనవరి20,21,22 తేదీలలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం దీనిముఖ్య ఉద్దేశమని వెలుగు ఏపిఎం వసంతపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి పి నిర్మల, వెలుగు సీసీలు హరి, జైపాల్,అజీరయ్య, రాధా రాణి, మస్తానమ్మ, వివో ఏలు మరియు ఈ -నారి సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# పంటల నమోదు విరాలపై ఏడిఏ ఆరా



దొర్నిపాడు జనవరి 20పల్లె వెలుగు న్యూస్
మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న రైతులు సాగుచేసిన పంటల వివరాలపై మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో మంగళవారం కోయిలకుంట్ల సహాయ సంచాలకులు సుధాకర్ నమోదు వివరాల ను అడిగి తెలుసుకున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రమీల తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని, అలాగే ఇంకా ఎవరైనా మిగిలిపోయిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రానున్న రోజుల్లో ఈ రిజిస్ట్రేషన్ ఐ డి ద్వారానే పథకాల వర్తింపజేస్తారని తెలిపారు. అలాగే రైతులు ఖజూఖఅఎం 2.0 ఖజూజూ అబ తమ ఫోన్ లలో ఇన్స్టాల్ చేసుకోవాలని ,దీని ద్వారా రైతులు మార్కెట్,వాతావరణ సమాచారం , నూతన వంగడాలు మొదలైన వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ

**-శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతామాధురి**
**-అతిపిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించిన నూతన అధ్యక్షుడు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిష్క్రమిత అధ్యక్షుడు జేపీ నడ్డా నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతామాధురి హాజరై, నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గీతామాధురి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జేపీ నడ్డా మరియు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీల సమక్షంలో ఈ బాధ్యతల స్వీకరణ అత్యంత వైభవంగా జరిగిందని పేర్కొన్నారు. కేవలం 45 ఏళ్ల వయసులో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీకి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, అతిపిన్న వయస్కుడిగా నితిన్ నబీన్ రికార్డు సృష్టించారని ఆమె కొనియాడారు. "నేను బీజేపీ కార్యకర్తను.. నా బాస్ నితిన్ నబీన్" అని స్వయంగా ప్రధాని మోదీ ప్రకటించడం బీజేపీలోని అంతర్గత ప్రజాస్వామ్యానికి, కార్యకర్తలకు ఇచ్చే గౌరవానికి నిదర్శనమని ఆమె అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం, ఆదరణ కలిగిన మహోన్నతమైన పార్టీ బీజేపీ అని, నూతన అధ్యక్షుడి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని గీతామాధురి ధీమా వ్యక్తం చేశారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
బుధవారం 21-01-2026

## జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల




**పల్లెవెలుగు బేతంచెర్ల ( జనవరి 20 ):-**
బేతంచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగామంగళవారం ఆవిషరించారు. అనంతరం డోన్ ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ... బేతంచర్ల జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కుమార్ పలు స్వచ్ఛంద సేవ కార్యక్రమాల్లో పాల్గొని , మండల ప్రజలకు తమ వంతు సహాయం అందిస్తున్నాడని ఆయనను ఎమ్మెల్యే కోట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఉన్నం. ఎల్ల నాగయ్య,జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాజు, మహేష్, మహేంద్ర, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలకు సీల్డ్ టెండర్లు



**మహానంది, పల్లె వెలుగు**
మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి, ఉగాది ఉత్సవాల కోసం నిర్వహించనున్న పలురకాల సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలాలను ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం దేవస్థానం కార్యాలయంలో నిర్వహించిన టెండర్లలో క్షేత్రంలో విద్యుత్ అలంకారాల కోసం రూ. 7,49,300 లక్షలు, సప్లయిర్స్ సామాగ్రిని అందించేందుకు రూ. 3.49 లక్షలతో కోవెలకుంట్లకు చెందిన వీరభద్ర సప్లయిర్స్ వారు దక్కించుకున్నారు. ఉత్సవాల ఫోటోలు తీయడానికి రోజుకు రూ. 8 వేల ప్రకారం, ఒక్కో ఫోటో కాపీని రూ. 8 లకు అందించేలా అల్లినగరం గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ దక్కించుకున్నారు. అలాగే ఉత్సవాలకు అవసరమైన పూలమాలలు, అలంకారాల నిమిత్తం పూల సరఫరా, మండపాలకు సున్నం పూతలు, భక్తుల క్యూలైన్ల ఏర్పాట్లల్లో టెండరుదారులు అధికంగా ధరలు కోడ్ చేయడం జరిగిందన్నారు. ఇందులో నెగోసియేషన్ చేసిన తర్వాత నిర్ణయంచడం జరుగుతుందని అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జనార్ధన్ శెట్టి, ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధరరెడ్డి, ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సేవలో రైల్వే జీఎం పూజలు

**మహానంది, పల్లె వెలుగు**
మహానంది పుణ్యక్షేత్రంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ పూజలు నిర్వహించారు. మంగళవారం వీరికి ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి, ఏఈఓ మధు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత



మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కోటీశ్వరుల వందే భారత్ రైలు కాదు, సామాన్యుని రైలు ఆపండి

**రైల్వేస్టేషన్ లోని రెండు ప్లాట్ ఫామ్స్ లో కుర్చీలు, షెల్టర్ నిర్మాణం తక్షణమే ఏర్పాటు చేయాలి**

**సీపీఐ, ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ గారికి వినతి పత్రం అందజేత**



**పల్లెవెలుగు బేతంచెర్ల (జనవరి 20):-**
కరోనా సందర్భంగా రద్దయిన అన్ని ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళను పునరుద్ధరించాలని, డోన్ గుంటూరు ప్యాసింజర్ యధావిధిగా కొనసాగించాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా, మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శులు ప్రదీప్, మధు,సీపీఐ నాయకులు బాలు, ఖదీర్, దేవరాజు, గోపి, శాంతరాజులతో కలిసి బేతంచెర్ల రైల్వే స్టేషన్ నందు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, సికింద్రాబాద్, సంజయ్ కుమార్ శ్రీవాత్సవ గారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు అనంతరం మాట్లాడుతూ.వంద సంవత్సరాల క్రితం బ్రిటిస్ వారు ముందుచూపుతో బేతంచర్ల పట్టణంలో రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేసి బేతంచర్ల మీదుగా వెళ్లే అన్ని రైళ్ళను ఆపారని,కరోనా తరువాత ఏ ఒక్క ఎక్స్ ప్రెస్ రైలు ఆగకపోవడంతో బేతంచెర్ల ప్రజలు, ప్రయాణికులు, ఉద్యోగస్తులు, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, వికలాంగులు, పూలు, పండ్లు, కూరగాయలు, టీ, సమోసా, అమ్ముకునేవారు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు తక్షణమే రైల్వే ఉన్నతాధికారులు స్పందించి కరోనా కారణంగా బేతంచర్లలో రద్దు చేసిన ఎక్స్‌ప్రెస్ రైళ్ళను అన్నింటిని తక్షణమే యధావిధిగా గతంలో మాదిరిగా నిలుపుదల చేయాలని, డోన్ నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉన్న, నియోజకవర్గ ప్రజలకు బంగారు బాతు లాగా ఉన్న డోన్ గుంటూరు ప్యాసింజర్ రైలును ధర్మవరం-నర్సాపురం కు పొడిగించడాన్నిభారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని గుంటూరు రాజధాని ప్రాంతాలకు వెళ్లే నియోజకవర్గ ప్రజలకు, చదువు నిమిత్తం వెళ్లే విద్యార్థులకు సీట్లు దొరికే ఏకైక రైలు డోన్-గుంటూరు ప్యాసింజర్ మాత్రమే అని అన్నారు, రైలును తొలగిస్తే నంద్యాల జిల్లా ప్రజల కడుపు కొట్టడమే అవుతుందని, కావున యధావిధిగా కొనసాగించాలని, అవసరమైతే ధర్మవరం-నరసాపురం కు నూతన రైలుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, కర్నూలు-విశాఖపట్నం, రాయచూరు-కాకినాడ, రైళ్ళను పునరుద్ధరించాలని, నంద్యాల-కర్నూలు డెమో రైలుని మెమూ రైలుగా అప్ గ్రేడ్ చేసి, సమయ వేళలలో మార్పులు చేసి, రైలులో ప్రయాణికులకు టాయిలెట్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు, గుంటూరు-ఔరంగాబాద్ రైలుని మల్కాపురం, బుగ్గానపల్లె, పాణ్యం లలో నిలుపుదల చేయాలని, రైల్వే నిబంధనల ప్రకారం బేతంచెర్ల రైల్వే స్టేషన్లో రెండు ప్లాట్‌ఫారమ్స్ ను ఆధునీకరణ చేసి, షెల్టరు, ప్రయాణికులకు ఐఓఎస్ మినరల్ వాటర్ ప్లాంట్ ను, కూర్చోవడానికి కుర్చీలు, లైటింగ్, రైళ్ల అనౌన్స మెంట్ రైళ్ల డిస్‌ప్లే బోర్డులను రెండు ప్లాట్ఫామ్స్ లో ఏర్పాటు చేయాలని, కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలును రెగ్యులర్ ట్రైన్ చేయాలని, తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ గారికి సీపీఐ బృందంతో అందజేశారు రైల్వే అధికారులు స్పందిస్తూ వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్-వాష్ అండ్ గో' కార్యక్రమం





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు వాహనాల డ్రైవర్లకు "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు.జిల్లా లో ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలోని నేషనల్ హైవేల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు.వాహనాలను అతి వేగంతో నడపకూడదని, రాంగ్ రూట్ లో వెళ్ళకూడదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదని పోలీసు అధికారులు ఆయా వాహనాల డ్రైవర్లకు తెలియజేస్తున్నారు.



# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే

**పిల్లలకి నాణ్యమైన భోజనం అందించాలి**
**అందించలేని ఎడల వంట ఏజెంట్లను తొలగిస్తా,**
**మండల ఎంపీడీవో వై ,పుల్లయ్య,**




**నందవరం పల్లె వెలుగు జనవరి 20**
నందవరం మండలంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జరుగుచున్నది. మండలంలో 20015 కుటుంబాలు కలవు. వీటన్నిటిని ఈనెల 26 తారీకు లోపల పూర్తి చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం వారు సమాచారం కోసం మరియు పథకాల లబ్ది వగైరా వాటికి ఈ సర్వే ని ప్రామాణికంగా తీసుకొని ఉన్నారు. కావున మండలంలోని ప్రజలు తప్పనిసరిగా మీ క్లస్టర్ సంబంధించిన స్వర్ణ గ్రామ ఉద్యోగులకు సహకరించి సర్వేను పూర్తి చేపించుకోవాలి. ఈరోజు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను నందవరం గ్రామంలో బీసీ కాలనీ నందు పరిశీలించడం జరిగింది. దీనితోపాటు అంగన్వాడి సెంటర్- 8 లో పిల్లలకు అందిస్తున్న సదుపాయాలు మరియు బిసి కాలనీ లోని ఎంపీపీ (స్పెషల్) స్కూల్ నందు మిడ్ డే మిల్స్ పరిశీలించి నిర్వహణ దారులకు తగు సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, స్కూల్ హెచ్ ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.



# కడప ఇస్తేమా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు







**-సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు మంత్రుల ఆదేశం**
**-5 లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా**
**-ఇస్తేమా ఏర్పాట్లపై సమీక్ష చేసిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, సవితమ్మ, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**కడప జనవరి 20 (పల్లె వెలుగు):**
కడపలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు.కొప్పర్తి పారిశ్రామికవాడ సమీపంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జాతీయ స్థాయి తబ్లిగి జమాతే ఇస్తేమా నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను మంత్రులు ఆదేశించారు. మంగళవారం మంత్రుల బృందంతో పాటు కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ బీటెక్ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , జిల్లా ఎస్పీ నచికేత్,వివిధ శాఖల అధికారులతో కలసి ఇస్తేమా నిర్వహణ తుది ఏర్పాట్లపై సమీక్ష చేశారు.ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ముస్లింలు తరలివస్తున్నారు. దాదాపు 5 లక్షల పైగా ముస్లింలు ఇస్తేమాకు హాజరవుతారని పేర్కొన్న మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.లక్షలాదిగా తరలివస్తున్న వారందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అన్ని ప్రభుత్వ శాఖలు ముందుకు సాగాలని మంత్రులు ఎన్ఎండి ఫరూక్, సవితమ్మ, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచనలు చేశారు.ఇస్తేమా కు తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు భద్రతా ఏర్పాట్లు, రవాణా నిర్వహణ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వైద్య శిబిరాలు తదితర అంశాలపై మంత్రులు ఫరూక్, సవితమ్మ, రాంప్రసాద్ రెడ్డి లు అధికార యంత్రాంగానికి పలు సూచనలు చేశారు.ఇస్తేమా కు తరలి వచ్చే భక్తులు భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, కార్యచరణబద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని మంత్రుల ఆదేశించారు.జాతీయ స్థాయి జమాతే తబ్లిగి ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.25 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించిన మైనారిటీ మంత్రి ఫరూక్ తెలిపారు.జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ మాట్లాడుతూ..జనవరి 23, 24, 25 తేదీలలో జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి “శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా“ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్ల ను చేస్తున్నామని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. మైనార్టీ సోదరులు నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమం ను మైనార్టీ సోదరులు ఎంతో నిజాయితీగా, సేవాభావంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని,ఇది చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ కలిసి చేసుకునే అతి పెద్ద మైనార్టీ పండుగ గా ఈ ఇస్తేమా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం ను అత్యంత ప్రాధాన్యత గా తీసుకొని,ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఆదేశించారని, ఈ నేపథ్యంలో కలెక్టర్, ఎస్పీ స్థానిక శాసనసభ్యులు పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించారనన్నారు. ప్రభుత్వం అన్ని విభాగాల ద్వారా అవసరమైన వసతులు, త్రాగునీరు, రోడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు ఏర్పాటు చేసిందని.100 పడకల ఆసుపత్రి, 350 మంది పారిశుధ్య కార్మికులు, బస్సు సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారని,మైనార్టీలను గౌరవించే కూటమి ప్రభుత్వం సహకారంతో ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు.రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు.మూడు రోజులు పాటు జరిగే ఇస్తేమా కార్యక్రమానికి ఆంధ్రా, తెలంగాణ నుండి కూడా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు రావడం జరుగుతుందనన్నారు. ముఖ్యంగా ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి రోడ్ మ్యాపు, త్రాగునీరు, విద్యుత్, మెడికల్,ట్రాఫిక్, బందోబస్తు,ఫైర్ సేఫ్టీ, బ్యారికెట్స్ వంటి తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇస్తేమా కార్యక్రమం ప్రశాంత వాతావరణం లో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలనన్నారు. ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.25 కోట్లు విడుదల చేసిందన్నారు. **జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...**ఇస్తేమా కార్యక్రమ నిర్వహణ కు ఇది వరకే తీసుకున్న నిర్ణయం ప్రకారం అందరూ అంగీకరించిన ప్రణాళిక ను అనుసరించి వివిధ రకాల పనులను చేపట్టడం జరిగిందని,ఈ పనులు దాదాపుగా పూర్తయ్యాయని మిగిలిన పనులను బుధవారం లోపు పూర్తి దశకు చేరుకునే స్థితిలో ఉన్నాయన్నారు ముఖ్యంగా ఏపీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు పనులు, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా త్రాగునీటి సరఫరా, ట్రాన్స్‌కో ద్వారా విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా కమిటీకి సహకారంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 తాత్కాలిక ఆసుపత్రులు, 4 అంబులెన్సులు ఏర్పాటు చేసి,డాక్టర్లు అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే తాత్కాలిక మరుగుదొడ్ల నిర్వహణ తో పాటు భద్రత కోసం సీసీ కెమెరా లను కూడా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు జిల్లా ఎస్ పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ... ఇస్తేమా కార్యక్రమ నిర్వాహకులతో పోలీస్ శాఖ సమన్వయంతో సెక్యూరిటీ మరియు సేఫ్టీ ప్లాన్‌ను రూపొందించడం జరిగింది. ఇందులో ట్రాఫిక్ సెక్టార్ నుంచి రూట్ క్లియరెన్స్ వరకు సెక్టర్ వారీగా విభజించి ప్రణాళిక అమలు చేయబడుతుందనన్నారు.. సమావేశం నిర్వహించే ప్రాంతాన్ని భద్రత మరియు సురక్షిత దృష్టి కోణంతో నిర్వహించడంతో పాటు, పార్కింగ్ స్థలాలను కూడా పూర్తిగా ఎంపిక చేయడం జరిగిందని, అదే విధంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను అమలు చేస్తామని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ నందు ట్రాన్స్‌కో, వైద్య ఆరోగ్య శాఖ, ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందు బాటులో ఉంటారని తెలిపారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ... కమలాపురం నియోజకవర్గ పరిధిలో ఇస్తేమా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషమని, ఈ కార్యక్రమ నిర్వహణలో ఎక్కడ కూడా ఎలాంటి ఆవంచానీయ సంగటనలు జరగ కుండా ఎవరికి అంతరాయం జరగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామన్నారు.కలెక్టర్ గారు సంబంధిత అధికారులతో కమిటి ఏర్పాటు చేశారని,నేను కూడా అందుబాటులో ఉంటాము అని, గౌ.ముఖ్యమంత్రి గారి తరపున నుండి మాకు ఆదేశాలు అందాయన్నారు. ఈ కార్యక్రమాన్ని మా కమలాపురం నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన కమిటి వాళ్ళ అందరికి కూడా ధన్యవాదాలు తెలిపారు.ఈ సమీక్ష లో డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఐర్విన్, ఏపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి,డిపివో రాజ్యలక్ష్మి, ఏపీఎస్పీడిసిఎల్ ఎన్ఈ రమణ,ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ ఏడుకొండలు, ఆర్ అండ్ బి ఎస్ఈ చంద్ర శేఖర్,నాయకులు బిటెక్ రవి,అమీర్ బాబు, తదితర అధికారులు, కమిటీ కార్యవర్గ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతి ఘటనలో నలుగురిపై వేటు




**మహానంది, పల్లె వెలుగు**
మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి విజయ్ కుమార్ తీవ్రంగా గాయపడి ఈ నెల 11వ తెదీన మృతి చెందాడు. ఆరవ తేదీన పాఠశాల ఆవరణలో పరిగెత్తుతూ కిందపడి తలకి ఇనుప కడ్డీలు కుచ్చుకొని తీవ్రంగా గాయపడి, కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. ఈ ఘటనపై విచారణ చేసిన ఉన్నత అధికారులు ఉపాధ్యాయుల నిర్లక్ష్యాన్ని గుర్తించి, పాఠశాల హెడ్మాస్టర్ సత్యాలు, డిప్యూటీ వార్డెన్ , ఫిజికల్ సైన్స్ టీచర్ , నాగమ్మ, గౌరీలక్ష్మిలను సస్పెండ్ చేయడంతో పాటు సీఆర్టీ సునందనను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# గోనెగండ్ల పోలీస్ స్టేషన్ ను అకస్మాత్తుగా తనిఖీ

**జిల్లా ఎస్పీ విక్రాంత్ ఐపీఎస్'**



**గోనెగండ్ల పల్లె వెలుగు జనవరి 20**
కర్నూలు జిల్లాలో గోనెగండ్ల సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.గోనెగండ్ల సర్కిల్ కార్యాలయాన్ని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.గోనెగండ్ల సర్కిల్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు.రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు.ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు.!బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. కర్నూలు ఎస్పీ ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , గోనెగండ్ల సర్కిల్ సిఐ చంద్రబాబు నాయుడు ఉన్నారు.

# బైండోవర్ కేసు నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తి అరెస్ట్..రిమాండ్ కు తరలింపు

**గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ సిసి నాగార్జున రెడ్డి**
**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల నంద్యాల జిల్లా గడివేము మండలం గడిగ రేవుల గ్రామానికి చెందిన**
**ముద్దాయి మేకల.సురేష్ ఏ మైకేల్ , వయస్సు 31 సం,,లు , లేట్ బజార్ గడిగరేవుల గ్రామం ,గడివేముల మండలము.**



**అరెస్ట్ చేసిన స్థలం**
గడివేముల తహశీల్దార్ మరియు మండల కార్యనిర్వాహక మెజిస్ట్రేట్ గారు యిచ్చిన ఉత్తర్వుల మేరకు 20/01/2026 ఫ్ 14.30 ష్ట్రతీం. వీ=ా ాటటఅఎవ వద్ద , గడివేముల గ్రామం & మండలము. గతంలో పలుకేసులలో ముద్దాయిగా ఉంటూ ఇప్పటికీ సుమారు 8 నెలల క్రిందట అనగా 24-04-2025 తేదీ రాత్రి సమయాలల్లో నంద్యాల టౌన్ కు చెందిన కొంత మంది వ్యక్తులతో కలసి అనుమానాస్పదముగా గడిగరేవుల గ్రామంలో తిరగుతూ గొడువపడి వుండగా ముద్దాయిని గడివేముల పోలీసు వారు ఎటువంటి చట్ట వ్యతిరేకకార్య కలాపాలలో పాల్గొనకుండా సత్ప్రవర్తన కల్గి ప్రజా శాంతికి భంగం కల్గించకుండా వుండాలని గడివేముల తహశీల్దార్ వెంకటరమణ మరియు మండల కార్యనిర్వాహక మెజిస్ట్రేట్ గారి వద్ద హాజరుపరచగా ముద్దాయి ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయకుండా ఒక సంవత్సర కాలం సత్ప్రవర్తన కల్గి వుంటానని ఒప్పుకోవడం జరిగింది.ఈ సంవత్సరకాలంలో ఏదైనా నేరం చేసిన యెడల నేను .1,00,000/-( అక్షరాల ఒక లక్ష రూపాయలు) చెల్లించుటకు సమ్మతించి స్వంత పూచీకత్తు ఇవ్వడం జరిగింది. ముద్దాయి పై బైండోవర్ కేసు నిబంధనలను ఉల్లంఘించి నంద్యాల మండలం కొత్తపల్లే గ్రామంలో ఒక వ్యక్తి పై దాడి చేసిన వుండి నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ నందు జతీ చీశీ సిఆర్ నంబర్267/2025 గా 03.12.2025 వ తేదీ కేసు పెట్టగా ముద్దాయి సదరు కేసులో జైలు కు వెళ్ళి వచ్చినందున కేసులోని ముద్దాయిని గడివేముల తహశీల్దార్ మరియు మండల కార్యనిర్వాహక మెజిస్ట్రేట్ గారి వద్ద హాజరుపరచగా భారతీయ నాగరిక్ సురక్ష సంహిత నిభందన 141 1(బి) ప్రకారము సత్ప్రవర్తన ఉల్లంఘన నోటీస్ యిచ్చి మీరు రూ .1,00,000/-( అక్షరాల ఒక లక్ష రూపాయలు) చెల్లించమని తెల్పగా ముద్దాయి సదరు ఉల్లంఘన నోటీస్ లో తెల్పిన మేరకు రూ .1,00,000/-( అక్షరాల ఒక లక్ష రూపాయలు) ను చల్లించలేను అని తెల్పినందున గడివేముల తహశీల్దార్ మరియు మండల కార్యనిర్వాహక మెజిస్ట్రేట్ గారు యిచ్చిన ఉత్తర్వుల మేరకు ముద్దాయిని 20/01/2026 వ తేదీ మధ్యాహ్నం 14.30 గంటలకు తాసిల్దార్ వద్ద గడివేముల గ్రామం & మండలము నందు అరెస్టు చేసి నంద్యాల సబ్ జైల్ కు పంపడమైనది సి సి నాగార్జున రెడ్డి తెలపడం జరిగింది..

# గ్రామ అభివృద్ధే లక్ష్యం-సర్పంచ్ గున్నెళ్ళ శ్రీనివాస్

**వెల్దండ జనవరి 20 పల్లె వెలుగు దినపత్రిక:**



మండల పరిధిలోని రాచూర్ గ్రామ సర్పంచ్ గున్నెళ్ళ శ్రీనివాస్ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు. మంగళవారం పారిశుధ్య పనుల్లో భాగంగా మోరీల్లో పూడిక తీయించడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో..గ్రామంలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, మౌలిక వసతులు, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన పరిసరాలు కల్పించి ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచుతానని చెప్పారు.అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి పరిచి, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని , విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
బుధవారం 21-01-2026

## విద్యార్థులకు రోడ్డు భద్రత వ్యాసరచన, ఉపన్యాస పోటీలు . బహుమతులు అందజేత




**వెల్దండ జనవరి 20 పల్లె వెలుగు దినపత్రిక:**
మండల పరిధిలోని కొట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు రోడ్డు భద్రత అంశాల పై అవగాహన కల్పించి, పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ప్రజలకు రోడ్డు భద్రత విషయాలను అవగాహన కల్పించి, ప్రాణాంతక ప్రమాదం తగ్గించడానికి విద్యార్థులు గ్రామంలో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పోటీలు నిర్వహించామని తెలుగు ఉపాధ్యాయులు చెన్నకేశవులు తెలిపారు.వ్యాస రచనలో ప్రథమ బహుమతి బి.అవంతిక పదవ తరగతి విద్యార్థిని, ద్వితీయ బహుమతి కే. గౌతమ్ 9వ తరగతి , ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి కే. వర్షిత 8వ తరగతి, ద్వితీయ బహుమతి బి. త్రివేణి 8వ తరగతి విద్యార్థులు బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఉపాధ్యాయులు సరిత, ఉపాధ్యాయులు ప్రభావతి, ధార్య, జహంగీర్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

-రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ప్రధాన కార్యదర్శి.. తగుళ్ళ కొండల్ యాదవ్



**వెల్దండ జనవరి 20 పల్లె వెలుగు దినపత్రిక:**
పోతెపల్లి గ్రామానికి చెందిన బోయిన్ పల్లి అల్లాజి గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ.. మంగళవారం ఉదయం మృతి చెందారు. మృతుడి కుటుంబానికి రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ళ కొండల్ యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన మరణం తీరని లోటని, వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శారద బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు అశోక్ కుమార్, వావిళ్ళ కొండల్ యాదవ్, ఎగిరి శెట్టి శివ, ఉడుత బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభలో సమాధానం చెప్పలేక హరీష్ రావు పై ఫోన్ టాపింగ్ కుట్ర

బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు పోలే అశోక్



**వెల్దండ జనవరి 20 పల్లె వెలుగు దినపత్రిక:**
కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి హరీష్ రావు బుల్లెట్ లాంటి ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సమాధానం చెప్పలేకే.. కుట్ర చేసి ఫోన్ టాపింగ్ కేసులో ఇరికించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోలే అశోక్ మంగళవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ప్రజల పక్షాన అసెంబ్లీలో చట్టపరమైన ప్రశ్నలను అడుగుతున్నారని, ఆయనను ఎలాగైనా అసెంబ్లీకి రాకుండా చేసి మీ యొక్క కాంగ్రెస్ పార్టీ దుర్బుద్ధి చూపుతోందని అన్నారు. గతంలో మీ ప్రభుత్వ పెద్దలు ఎన్నిసార్లు జైలుకు వెళ్లి వచ్చారో .. గుర్తు చేసుకోవాలన్నారు. అంతేకానీ తప్పుడు కేసులు పెడితే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం





### ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న ఎంఎల్ఏ. మహిళలకు చీరల పంపిణీ

**కేసముద్రం, జనవరి 20(పల్లె వెలుగు ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామంలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా క్రాంతి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి నాణ్యత లేని చీరలు కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచులకు మంచి నాణ్యత కలిగిన చేనేత చీరలను, డ్వాక్రా గ్రూపులో ఉన్న సభ్యులకే కాకుండా 18 సంవత్సరాలు నిండి, గ్రూపులో లేని ఆడపడుచులకు కూడా చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ అన్ని పథకాలకు మహిళల పేర్లు పెట్టడం, మహిళా గ్రూపులకు ఆర్టీసీ బస్సులను అద్దెకిస్తూ వాటి ద్వారా వచ్చిన లాభాలను గ్రూపు సభ్యులకే చెందే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, సోలార్ విద్యుత్తు కూడా గ్రూపులకు కేటాయిస్తూ, మహిళ ఆర్థిక సాధికారత సాధించే విధంగా ప్రభుత్వం వారి వెన్నంటి ఉండడం చాలా గొప్ప విషయమన్నారు. గత నాలుగు నెలల కాలంలో కేసముద్రం మండలంలోని డ్వాక్రా గ్రూపులకు రావలసిన పావులా వడ్డీ ఆరు కోట్ల 81 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. అమీనాపురంలో రెండు కోట్లతో స్త్రీ శక్తి భవనాన్ని నిర్మించడానికి నిధులను మంజూరు చేయడం జరిగిందని, అతి త్వరలో నిర్మాణం కూడా చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. కేసముద్రం మున్సిపాలిటీ చేయడమే కాకుండా 300 నుంచి 400 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సహాయ సహకారాలతో మంజూరు చేయించుకుని కేసముద్రం అభివృద్ధిని పరుగులు పెట్టించడం జరుగుతుందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం వల్ల ఈ ప్రాంత అభివృద్ధిని, మహిళా అభివృద్ధిని, ఇండ్లు లేని అందరికీ ఇల్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని, ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ వివేక్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న, రావుల మురళి, బండారు వెంకన్న, నీలం దుర్గేష్, బట్టు శ్రీనివాస్, బండారు దయాకర్, కూరెల్లి సతీష్, పోలేపాక నాగరాజు, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆయూబ్ ఖాన్, సామ సుధాకర్ రెడ్డి, జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, వేల్పుగొండ ఏలియా, లింగాల నేతాజీ, లాకావత్ బాలు నాయక్, ఆరిద్రపు శ్రీనివాస్, ఆరిద్రపు కుమార్, తరాల వీరేష్ యాదవ్, డాక్రా గ్రూప్ సిబ్బంది కొంగర రామ్మూర్తి, స్వర్ణలత అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యం లో దుప్పట్లు, దుస్తులు పంపిణీ

**ములుగు జిల్లా బ్యూరో,జనవరి 20 (పల్లె వెలుగు)**
రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం పంచాయతీ లో నిరుపేద ఆదివాసీలకు దుప్ప ట్లు, దుస్తులను అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ,ఆదేశం పై ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు టి. ఎస్డి.వాకర ఆదేశాలు మేరకు, అభయ ఫౌండేషన్ సహకారం తో మండలం లోని సూరవీడు పంచాయతీ కొండాపురం గ్రామంలోనీ సుమారు 20 కుటుంబాలకు దుప్పట్లు, దుస్తులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా సూరవీడు సర్పంచ్ ఇర్పా మురళి , ఉప సర్పంచ్ కొర్సా మురళి, జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ చెరుకూరి సతీష్ లు ఆదివాసి నీరు పేదలకు దుప్పట్లు, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మురళి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు మారుమూల మండలమైన వెంకటాపురం లోని కొండాపురం గ్రామం లో నిరుపేద ఆదివాసులకు దుస్తులు దుప్పట్లు అందజేయడం హర్షించ దగ్గ విషయమని అన్నారు. రెడ్ క్రాస్ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరించటం గొప్ప విషయమని, వెంకటాపురం లో మరిన్ని మారుమూల ప్రాంతాలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. 20 కుటుంబాలకు పంపించిన 6 కుర్తాలు. 44 పిన్నోస్ ,44



బ్లౌజ్ లు.16 బ్లాంకెట్స్. 44 నెక్కర్స్.6 పైజామాలు, 26 ట్రవుసెస్.66 షర్ట్స్ తదితర రకాల దుస్తులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , యువత తదితరులు పాల్గొన్నారు.

# మన్ననూర్ గిరిజన బాలికల వసతి గృహంలో సౌకర్యాల ఆకస్మిక తనిఖీ

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పర్యటన

**నాగర్ కర్నూల్, ప్రతినిధి/ శ్రీనివాస్ జనవరి 20 ( పల్లె వెలుగు ) :**
అమ్రాబాద్ మండలం మన్ననూర్‌లో గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహ పరిశీలన విద్యార్థినులకు అందుతున్న వసతి, భోజన సదుపాయాలపై సమీక్ష. విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ చదువు, ఆరోగ్యం, భోజన నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ సమయానికి భోజనం అందుతోందా? మెనూ ప్రకారం పౌష్టికాహారమా? అన్న అంశాల పరిశీలన వంటగది, భోజనశాల, పడకగదులు, మరుగుదొడ్ల తనిఖీ తాగునీటి సదుపాయం పరిశీలించిన జిల్లా కలెక్టర్ వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశం వంటగదిలో పరిశుభ్రతతో నాణ్యమైన ఆహారం తయారు చేయాలని సూచన విద్యార్థినుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణకు ఆదేశాలు అవసరమైతే వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచన హాజరు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశం. గిరిజన బాలికలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పూర్తిగా అందాలన్న కలెక్టర్. సమస్యలు ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని స్పష్టం విద్యార్థినుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: జిల్లా కలెక్టర్. కలెక్టర్ వెంట జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.







# పెండింగ్ ట్రాఫిక్ చలాన్‌లపై బలవంతం వద్దు: తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

-వాహనదారులను ఇబ్బంది పెట్టొద్దని ట్రాఫిక్ పోలీసులకు సూచన
-చలాన్ వసూలు పేరుతో తాళాలు లాక్కోవడం, వాహనం ఆపడం నిషేధం
-చట్ట ప్రకారం నోటీసుల జారీకి ఆదేశం



హైదరాబాద్, జనవరి 20 (పల్లె వెలుగు):
వాహనాల పెండింగ్ ట్రాఫిక్ చలాన్‌ల అంశంలో తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్‌ల పేరుతో వాహనదారులను బలవంతంగా ఇబ్బంది పెట్టవద్దని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించింది. చలాన్‌లు వసూలు చేసే క్రమంలో బలవంతపు చర్యలు చట్టబద్ధం కాదని కోర్టు స్పష్టం చేసింది.ట్రాఫిక్ పోలీసులు పెండింగ్ చలాన్‌ల వసూలు కోసం వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. వాహనాలను ఆపి, తాళాలు లాక్కోవడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం జరుగుతోందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.ఈ నేపథ్యంలో హైకోర్టు ట్రాఫిక్ పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వాహనాలను ఆపిన సమయంలో చలాన్‌లు చెల్లించాలని బలవంతం చేయకూడదని, వాహన తాళాలు తీసుకోవడం, వాహనాన్ని నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడరాదని పేర్కొంది. వాహనదారు స్వచ్ఛందంగా చలాన్ చెల్లించేందుకు ముందుకు వస్తే మాత్రమే పోలీసులు వసూలు చేయవచ్చని తెలిపింది.వాహనదారులు చలాన్‌లు చెల్లించడానికి ఇష్టపడని పక్షంలో, చట్ట ప్రకారం వారికి నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఆదేశించింది. ట్రాఫిక్ నిబంధనల అమలులో ప్రజల హక్కులు, గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని కోర్టు స్పష్టం చేసింది.

# రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణ సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి: ఎస్పీ నరసింహ




-వాహనాలపై నిలబడి ప్రయాణం చేయడం ప్రమాదం.
-సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు ముందుకు రావాలి.

జనవరి 20 (పల్లె వెలుగు):
జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించి గత నెలలో జరిగిన నేరాల స్థితిగతులను సమీక్షించారు అనంతరం కేసు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. నేర నిరూపణలో సిబ్బంది సాంకేతిక సామర్థ్యం కలిగి ఉండాలి, పిర్యాదులపై త్వరగా స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేసుకోవాలి, రాత్రిళ్ళు పెట్రోలింగ్ పటిష్టంగా ఉండాలి, కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలి, కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా పని చేయాలి, పోక్సో కేసుల్లో, మహిళా సంభంద కేసుల్లో వేగంగా దర్యాప్తు చేసి కోర్టులతో సమన్వయంగా పని చేసి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలి. పోలీసు పని విభాగాల్లో సమర్థవంతంగా పని చేయాలి, పోలీసు వేగవంతమైన సేవలు అందించినప్పుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ వాహన దారులను ప్రజలను రోడ్డు భద్రత పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. నేరాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను, వ్యాపారులను ప్రోత్సహించాలి అని తెలిపినారు.రోడ్డు భద్రత పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ముందుకెళ్లాలి అని అధికారులకు సూచనలు చేశారు. ప్రయాణ సమయంలో ప్రజలు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు. వాహనాలపై నిలబడి ప్రయాణం, ఎక్కువ మంది ప్రయాణం చేయడం ప్రమాదమని గుర్తు చేశారు. తప్పుడు మార్గంలో ప్రయాణం చేయొద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు అసాంఘిక కార్యకలాపాలకు అక్రమ రవాణాలకు పాల్పడితే అలాంటి వారిని ఉపేక్షించమని హెచ్చరించారు.ఈ సమావేశం నందు జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్ పెక్టర్ హరిబాబు, ఇన్స్ పెక్టర్ నాగేశ్వరరావు, రాజశేఖర్, వెంకటయ్య, లు, ఐటి కోర్ సిబ్బంది, డిసిఆర్బి సిబ్బంది ఉన్నారు.

# సిపిఎం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఆటో సొసైటీ సంఘం

రాజేంద్రనగర్ రంగారెడ్డి ఆటో బాధితులు మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది

రంగారెడ్డి పల్లె వెలుగు ప్రతినిధి
ఆటో యూనియన్ ల ఆధ్వర్యంలో జరుగుతున్న స్ట్రైక్ లో భాగంగా ఈరోజు రాజేంద్రనగర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నరేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల నాయకులు బచ్చలకూర స్వామి హాజరై మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల మీద ఓలా ఉబర్ రాపిడో కంపెనీల వల్ల స్థానికంగా ఉంటూ ఆటో నడుపుకుంటున్న డ్రైవర్లకు ఆర్థికపరమైన ఇబ్బందులతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న భృతిని త్వరగా అందించాలని, ఓలా ఉబర్ రాపిడో సంస్థలలో ఆటోలు నడుపుకునే వాళ్లను సిటీలోనే పరిమితం చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆటోలకు గిరాకీలు లేక ఆటో ఫైనాన్స్ లు కట్టలేక చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. దానికి తోడుగా ఓలా ఉబర్ రాపిడో సంస్థల వలన చాలా నష్టపోతున్నామని అప్పుల పాలవుతూ ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి కనుక వాళ్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రేఖ నాయక్ శ్రీను ముదిరాజ్ కుమార్ పద్మారావు కుమార్ రమేష్ యాదగిరి నర్సింగ్ పాల్గొన్నారు. గోపి నాయక్ భాస్కర్ రెడ్డి తిరుపతిరెడ్డి రాజు తదితరులు తన విన్నపాన్ని తెలిపారు.




# అనారోగ్యానికి గురైన వ్యక్తికి అండగా నిలిచిన.. జోగయ్య



వెల్దండ జనవరి 20 పల్లె వెలుగు దినపత్రిక:
వెల్దండ మండల కేంద్రానికి చెందిన కర్నేకంటి వెంకయ్య ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కానుగుల జోగయ్య కన్యాకుమారి అనారోగ్యానికి గురైన వెంకయ్యను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధైర్య పడకూడదు, అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిరంజన్, సీనియర్ నాయకులు గోవర్ధన్ సింగ్, వార్డు సభ్యులు సిరిసనగండ్ల శేఖర్, లింగం ముదిరాజ్, వార్డు సభ్యులు ఎన్నం నారాయణరెడ్డి, మావిళ్ళ గణేష్, పుష్పలత, పిల్లి సురేష్, అరుణ్, బస్నమోని మల్లయ్య, గొడుగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



ములుగు జిల్లా బ్యూరో, జనవరి 20 (పల్లె వెలుగు)
ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలోని వివిధ గ్రామాలు కు చెందిన వారికి మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన నగదు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం, బిసి మరిగూడెం సర్పంచులు తాటి సరస్వతి, సురిటి రాజేశ్వరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీరాములు రమేష్, కాంగ్రెస్ నాయకులు లకు మల్ల మోహన్ , గుండమల్ల కిరణ్, డర్ర రవి, లబ్ధిదారులు,పలువురు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు. పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిఎం. వి సునీత ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీసీ సిబ్బంది



జనవరి 20 (పల్లె వెలుగు)
ఇటీవల సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన వి సునితని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆమె కార్యాలయంలో ఆర్టీసీ సూపర్వైజర్ల సమక్షంలో సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట డిపో మేనేజర్ సునీత మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది ముందు వరుసలో ఉన్నా రాని వివరించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీ ప్రజలకు మరింత చేరువైందని తెలిపారు. సురక్షితమైన ప్రయాణానికి ఆర్టిసి బస్సులు భరోసా కల్పించేలా సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తాన్నారు. అంకితభావంతో పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ బి. సైదులు, సూపర్వైజర్లు జి. రమశ్రీ , కే ధనమ్మ, బి రామయ్య, మాచర్ల భాస్కర్, ఆర్టీసీ సిబ్బంది ప్రతినిధులు సుంకరి శ్రీనివాస్, సుధాకర్ గౌడ్, ఎండి అబ్దుల్ ఘని,పాదూరి రమేష్,విజయ ఆనంద్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
బుధవారం 21-01-2026

## కాంగ్రెస్ అవినీతి, అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలు బహిర్గతం చేస్తాం: కేటీఆర్

-నోటీసులకు భయపడేది లేదు, ప్రశ్నిస్తూనే ఉంటాం

-సింగరేణి టెండర్లలో కుట్రలు, బెదిరింపులు

-సిట్ విచారణల పేరుతో ప్రజల దృష్టి మళ్లింపు

హైదరాబాద్, జనవరి 20 (పల్లె వెలుగు):



తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు బాధ్యతాయుతమైన నాయకుడిగా హరీష్ రావు ఈరోజు హాజరయ్యారని పేర్కొన్నారు. నోటీసులు, సిట్ విచారణల పేరుతో ఎన్ని అటెన్షన్ డైవర్షన్‌లు చేసినా కాంగ్రెస్ హామీల వైఫల్యం, పరిపాలన లోపాలపై ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, డబ్బుల కట్టలతో దొరికిన నేరచరిత్రను ఇతరులపై అంటించేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. అధికారం అందలం ఎక్కినా బుద్ధి మారలేదని, కాంగ్రెస్ అంటేనే స్కాంల రాజకీయమని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఇప్పటివరకు ఒక్క అధికారిక ప్రకటన కూడా రాలేదని, కేవలం లీకులిచ్చి ఎంతకాలం ప్రజలను మభ్యపెడతారని ప్రశ్నించారు. గతంలో హరీష్ రావుపై ఉన్న అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసును సుప్రీంకోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు.సింగరేణి టెండర్ల అంశంలో కీలక ఆరోపణలు చేస్తూ, ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి కేంద్రంగా టెండర్ల రిగ్గింగ్ జరిగిందని కేటీఆర్ అన్నారు. తొమ్మిది టెండర్లపై కుటుంబ నియంత్రణ ఉందని, మైనస్ టెండర్లు పడే చోట అంచనా విలువకన్నా అధికంగా టెండర్లు వేయించారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ వంటి అడ్డగోలు నిబంధనలతో కంపెనీలను బెదిరించారని, అర్హులైన సంస్థలకు సర్టిఫికెట్లు ఇవ్వలేదని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ వేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిసారి అవినీతి బయటపడితే అటెన్షన్ డైవర్షన్‌కు పాల్పడుతుందని కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీలోనే మంత్రులను ఎదుర్కొన్న హరీష్ రావును నలుగురు పోలీసుల ముందు కూర్చోబెట్టినా భయపడేది లేదన్నారు. న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, వెయ్యి నోటీసులు ఇచ్చినా, వంద సిట్‌లు వేసినా ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా తమ పార్టీ నిలుస్తుందని, మరో రెండు సంవత్సరాల తర్వాత తిరిగి తమ ప్రభుత్వమే వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## రంజాన్ ప్రార్థనలకు అన్ని ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

-మసీదుల పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్యం

-ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి

-సమస్యల పరిష్కారానికి క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు




యాదాద్రి భువనగిరి, జనవరి 20 (పల్లె వెలుగు):

రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రంజాన్ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మసీదుల పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రార్థనల సమయంలో త్రాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు క్యూ ఆర్ కోడ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రంజాన్ పండుగ రోజున ఈద్గాలలో జరిగే ప్రత్యేక ప్రార్థనలకు అవసరమైన వసతులు సమృద్ధిగా కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని మతాల పండుగలను సహోదర భావంతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మైనారిటీ అధికారి మోహన్ సింగ్, ఆర్డీవో రత్నకళ్యాణి, ముస్లిం మత పెద్దలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన -రాంరెడ్డి సర్వోత్తమ్ ,కొప్పుల వేణారెడ్డి

జనవరి 20 (పల్లె వెలుగు):




సీఎం సహాయ నిధి పేదలకు భరోసా అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ లో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.వందలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి కి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, ఛివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వేములకొండ పద్మ, గుణగంటి వంశీధర్, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న మూడేళ్లలో నేరేడుచర్ల మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తా

పేదల జీవితాలలో వెలుగు నింపడమే తన ధ్యేయం

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి

జనవరి 20 (పల్లె వెలుగు):



మహిళల జీవితాలలో ప్రత్యేకించి పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అందులో భాగంగానే వడ్డీ లేని రుణాల పంపిణీ ఇస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.మంగళవారం అయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ ఆవరణలో నేరేడుచర్ల మున్సిపల్ పరిధిలోని 404 స్వయం సహాయక మహిళా సంఘాలకు 52, 07,399 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.అంతేకాక ఇందిరా మహిళా శక్తి పథకం కింద 5498 మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తాను ప్రజా జీవితంలో తపస్సులా ముందుకెళ్తున్నానని పేదల జీవితాలు బాగుపడేలా చేయడమే తన ధ్యేయమని అన్నారు.నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో వడ్డీ లేని రుణాల పంపిణీ తో పాటు 5498 మందికి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.మిర్యాలగూడ నుండి నేరేడుచర్ల, కోదాడ మీదుగా ఖమ్మం జాతీయ రహదారి వరకు రహదారిని వేయించింది గతంలో తానేనని గుర్తు చేశారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు హుజూర్నగర్ లో 7.50 కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాలను, 4.50 కోట్ల రూపాయలతో డిగ్రీ కళాశాల భవనాలు నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని,హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 2.5 కోట్లతో సిటీ స్కాన్, డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకుగాను హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తే 40 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకొని 4500 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు.ప్రజా ప్రభుత్వం రాకముందు గత ప్రభుత్వం పేద ప్రజలకు దొడ్డు బియ్యాన్ని ఇచ్చేదని అలాంటిది మేము అధికారంలోకి వచ్చాక సన్న బియ్యం ఇస్తున్నామని అంతేకాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల పెద్ద భరోసా అని అన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకున్న రుణాలపై వడ్డీని ప్రభుత్వమే చెల్లించి వారికి పెద్ద ఎత్తున తోడ్పాటు అందిస్తున్నదన్నారు.నేరేడుచర్ల మున్సిపాలిటీలో 52,07,399 రూపాయల వడ్డీ లేని రుణంతోపాటు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆర్పీ లు, మున్సిపల్ సిబ్బంది ఇందిరమ్మ చీరలను జాగ్రత్తగా అర్హులైన ప్రతి ఒక్కరికి బాధ్యతగా పంపిణీ చేసి ప్రతి చీరకు రసీదు తీసుకోవాలని ఆయన సూచించారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ కే నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి,ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,మెప్మా సిబ్బంది,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు నాణ్యమైన గాగుల్స్ పంపిణీ

-రోడ్లపై దీర్ఘకాలం విధులు నిర్వర్తించే సిబ్బందికి రక్షణ

-కాలుష్యం, ధూళి, ఎండ నుంచి కంటి భద్రతకు చర్య

-ఉన్నతాధికారుల సమక్షంలో కమిషనరేట్‌లో కార్యక్రమం



హైదరాబాద్, జనవరి 20 (పల్లె వెలుగు):

సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కంటి భద్రతకు చర్యలుగా నాణ్యమైన గాగుల్స్‌ను పంపిణీ చేసినట్లు సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) డా. గజరావు భూపాల్ తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ గాగుల్స్‌ను సిబ్బందికి అందజేశారు.రోడ్లపై దీర్ఘకాలం విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసులకు కాలుష్యం, ధూళి, తీవ్రమైన ఎండ వంటి సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ గాగుల్స్ ఉపయోగకరంగా ఉంటాయని జాయింట్ సీపీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి చర్యలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావుతో పాటు మాదాపూర్, మెడ్చల్, కూకట్‌పల్లి, బాలానగర్ పరిధుల ఏసీపీలతో పాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు హాజరయ్యారు. సిబ్బంది సంక్షేమం పెరిగితే విధి నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు వ్యవస్థలో మానవ వనరుల భద్రత, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com